



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు






సంపుటి : 1 సంచిక : 243 పేజీలు :8 | సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) | ప్రచురణ : ఒంగోలు | శుక్రవారం 8 మే 2026 | వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE :243 PAGES :8 | EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) | PUBLISHED : ONGOLE | FRI 8 MAY 2026 | PRICE : 1/- RS

Simultaneously Published form Ongole,Visakhapatnam,Kakinada,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


# రవాణా వ్యయం భారీగా తగ్గాలి



- పారిశ్రామిక పార్కులకు రోడ్, రైల్ కనెక్టివిటీ పెరగాలి
- స్వర్ణాంధ్ర విజన్ 10 సూత్రాలపై సీఎం చంద్రబాబు సమీక్ష
- వివిధ అంశాలపై కలెక్టర్లకు ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం
- లాజిస్టిక్స్ ఖర్చులు తగ్గించాలి, అప్పుడే ఎక్కువ అభివృద్ధి సాధించగలమన్న సీఎం

పెన్ పవర్ డెస్క్:
స్వర్ణాంధ్ర–2047 విజన్ 10 సూత్రాలపై కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్లకు సీఎం దిశానిర్దేశం చేశారు. లాజిస్టిక్స్ ఖర్చులు తగ్గించగలిగితే అప్పుడు మరింతగా అభివృద్ధి సాధించగలమని అభిప్రాయపడ్డారు. రైలు మార్గం ద్వారా ప్రతీ కిలోమీటరుకు రూ.1.83 వ్యయం అవుతుంటే రహదారి మార్గంలో జరిగే రవాణా పై రూ.3.40 ఖర్చు చేయాల్సి వస్తోందన్నారు. రవాణా వ్యయం గణనీయంగా తగ్గితేనే ఏపీకి గరిష్టంగా ప్రయోజనం కలుగుతుందని వెల్లడించారు. పారిశ్రామిక పార్కులకు - మిగతా2లో



## హోర్ముజ్‌పై అమెరికా-ఇరాన్ మధ్య ఒప్పందం

- త్వరలోనే తెరుచుకోనున్న జలసంధి
- ఒకట్రెండు రోజుల్లోనే హోర్ముజ్ విషయంలో పూర్తి ఒప్పందం కుదిరి, జలసంధి అందుబాటులోకి వచ్చే అవకాశం

- మిగతా2లో



## హోర్ముజ్ జలసంధి దాటిన 11భారత నౌకలు

- ఇంకా 13 నౌకలు అక్కడే..
- విదేశాంగ శాఖ ప్రకటన
- మిగిలిన నౌకల్ని కూడా ఇండియా రప్పించేందుకు ఇరాన్‌తో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు వెల్లడి

- మిగతా2లో




## రాష్ట్రంలోని పలు జిల్లాల్లో అకాల వర్షం

- మరో 2 రోజులపాటు పిడుగులతో కూడిన వానలు!
- పలు జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందన్న రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ
- రైతులు వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచన

- మిగతా2లో

## త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు

### కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు



పెన్ పవర్ డెస్క్:
త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిద్దామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. రెండు రోజుల కలెక్టర్ల సమీక్షలో భాగంగా మొదటి రోజైన గురువారం సీఎం మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. రాష్ట్రంలో రూ.64 వేల కోట్ల విలువైన 624 రైల్వే ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయన్నారు. వీటితో పాటు రూ.2 లక్షల కోట్ల ప్రాజెక్టులు డీపీఆర్ దశలో ఉన్నాయన్నారు. ఎక్స్‌ప్రెస్, లోకల్ ట్రైన్స్ లాంటి ప్రాజెక్టులు వస్తాయని, నాలుగు లేన్లతో రైల్వే మార్గాల విస్తరణ జరగబోతోందని వెల్లడించారు



## ఏ ఉగ్రస్థావరం సురక్షితం కాదు

- ఆపరేషన్ సిందూర్ ముగింపు కాదు ప్రారంభం
- ఆపరేషన్ సిందూర్‌తో ఆ సందేశమిచ్చామన్న సైన్యం
- ప్రజలు, భద్రత, సార్వభౌమత్వాన్ని భారత్ కాపాడుకోగలదని వ్యాఖ్య
- ఆపరేషన్ సిందూర్‌కు నేటితో ఏడాది పూర్తి అయిన వేళ త్రివిధ దళాల అధిపతుల సమావేశం

- మిగతా2లో

## పిఠాపురంలో జనసేనదే పైచేయి

ఆ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జిగా వర్మ తొలగింపు



పెన్ పవర్ డెస్క్: పిఠాపురం నియోజకవర్గంలో జనసేన, తెలుగుదేశం పార్టీ నాయకుల మధ్య తరచూ గొడవలు జరుగుతూనే ఉన్నాయి. పిఠాపురం నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న విషయం తెలిసిందే. ఇటీవల ఆ నియోజకవర్గంలో నిర్వహించిన ప్రభుత్వ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు ఫొటో లేకపోవడంతో పిఠాపురం నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జి ఎస్‌వీఎస్ఎన్ వర్మ ప్రశ్నించారు. దీంతో జనసేన, టీడీపీ వర్గీయుల మధ్య తీవ్ర వాగ్వివాదం జరిగింది. జనసే, బీజేపీ, టీడీపీ నాయకులు, కార్యకర్తలు కలిసిమెలిసిగా ఉండాలని సీఎం పదేపదే చెబుతున్నా కొన్ని చోట్ల అందుకు భిన్నంగా - మిగతా2లో

## కేరళ సీఎం సీటుకు హోరాహోరీ పోరు

- ఎమ్మెల్యేలతో ఏఐసీసీ పరిశీలకులు.. వన్ టూ వన్ మీటింగ్
- కేరళ సీఎం ఎంపికకు ఏఐసీసీ కసరత్తు
- ఎమ్మెల్యేల అభిప్రాయాలు సేకరించిన పరిశీలకులు
- రేసులో వి.డి.సతీశన్, కేసీ వేణుగోపాల్, రమేశ్ చెన్నితాల
- ఈ నేతల మద్దతుదారుల మధ్య పోస్టర్ వార్
- మే 10కల్లా సీఎం ఎంపికపై ప్రకటన?

- మిగతా2లో





## రిసార్ట్‌కు 28మంది అన్నాడీఎంకే ఎమ్మెల్యేలు

- హాట్ హాట్‌గా తమిళ పాలిటిక్స్
- రిసార్ట్‌లో సుమారు 28 మంది ఏఐఏడీఎంకే ఎమ్మెల్యేలు ఉన్నట్లు సమాచారం
- అన్నాడీఎంకే పార్టీ నాయకత్వంలో విభేదాలు తలెత్తినట్లు వార్తలు

- మిగతా2లో

# సింగపూర్ తరహా అభివృద్ధికి ప్రణాళికలు

- 'నేను కాదు మనం'
- సింగపూర్ అత్యుత్తమ విధానాలతో మోడల్ జిల్లా
- ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న బలమైన వ్యవస్థలైన ఆర్టీజీఎస్, మీ భూమి, సింగిల్ డెస్క్ వంటి వాటిని సింగపూర్ మాదిరి ఒకదానితో ఒకటి అనుసంధానించాలన్న మంత్రులు




పెన్ పవర్ డెస్క్:
సీఎం చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో కలెక్టర్ల సదస్సు నిర్వహించారు. ఈ క్రమంలో సింగపూర్ వెళ్లొచ్చిన మంత్రులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. సింగపూర్ తరహాలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు పలు సలహాలు ఇచ్చారు. ఆర్థికపరమైన సవాళ్లను అధిగమిస్తూ ఏపీ ముందుకు వెళ్తోందని కలెక్టర్ల కాన్ఫరెన్సులో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ వివరించారు. ప్రజలకు ఏం మేలు జరుగుతుందోననే అంశాన్ని ఆలోచించి ప్రతి పైసా ఖర్చు చేస్తున్నామన్నారు. ప్రజలకు మెరుగైన జీవితం కల్పించేలా ప్రాధాన్యతలను మార్చుకుంటూ వెళ్తున్నామన్నారు. వ్యవస్థలో లోపాలను సవరించుకుంటూ ఆదాయాలను పెంచుకోవాలని తెలిపారు. రాష్ట్రంలోని డిజిటల్ ఇన్‌ఫ్రాను సమర్థంగా వినియోగించుకోవాలన్నారు. వృథా ఖర్చులను తగ్గించుకుని అభివృద్ధి కోసం వ్యయాలను పెంచాల్సి ఉందని తెలిపారు. - మిగతా2లో



## విజయ్ ప్రమాణస్వీకారంపై క్లారిటీ ఇచ్చిన లోక్ భవన్

- మిగతా2లో

- గవర్నర్ నివాసం ఎదుట 'టీవీకే' ఆందోళన
- తమిళనాడులో క్షణక్షణం మారుతున్న రాజకీయ పరిస్థితులు
- గవర్నర్ ఆర్లేకర్‌తో విజయ్ భేటీపై ప్రకటన విడుదల చేసిన లోక్‌భవన్




## కేరళ సీఎం సీటుకు హోరాహోరీ పోరు

కేరళ నూతన ముఖ్యమంత్రి రేసు రసవత్తరంగా మారింది. ఈ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయాన్ని సాధించిన కాంగ్రెస్ పార్టీ, నూతన సీఎం ఎంపికకు ముమ్మర కసరత్తు చేస్తోంది. దీంతో ముఖ్యమంత్రిగా ఎవరు ఎంపికవుతారు అనే దానిపై ఉత్కంఠ నెలకొంది. గురువారం రాష్ట్ర కాంగ్రెస్ శాసనసభా పక్ష (సీఎల్పీ) సమావేశాన్ని పర్యవేక్షించడానికి అఖిలభారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) నియమించిన పరిశీలకులు ముకుల్ వాస్నిక్, అజయ్ మాకెన్ తిరువనంతపురంకు చేరుకున్నారు. నగరంలోని కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (కేపీసీసీ) ప్రధాన కార్యాలయం ఇందిరా భవన్‌లో జరిగిన సీఎల్పీ సమావేశంలో వారు పాల్గొన్నారు. కేరళ సీఎం ఎంపికపై తుది నిర్ణయాన్ని తీసుకునే అధికారాన్ని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు ఇస్తూ ఏక వాక్య తీర్మానాన్ని ఆమోదించడంతో ఈ సమావేశాన్ని ప్రారంభిం చారు. వెంటనే ఏఐసీసీ పరిశీలకులు ప్రతీ ఎమ్మెల్యేతో సుదీ ర్ఘంగా ముఖాముఖిగా మాట్లాడారు. సీఎం ఎవరైతే బాగుం టుంది అనే దానిపై అందరు ఎమ్మెల్యేల రహస్య ప్రాధాన్య తలను నమోదు చేశారు. ఈ ప్రక్రియ ద్వారా సేకరించిన సమాచారంలోని ఎమ్మెల్యేల మెజారిటీ అభిప్రాయానికే కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే ప్రాధాన్యం ఇస్తారని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. ఈ విధంగా కేరళ సీఎం ఎంపిక ప్రక్రియతో ఓ వైపు తిరువనంతపురం, మరోవైపు దిల్లీలోని కాంగ్రెస్ వర్గాల్లో రాజకీయ వేడి రాచుకుంది.

**కేసీ వేణుగోపాల్‌కు ఛాన్స్ దక్కేనా?**

పదేళ్ల విరామం తర్వాత కాంగ్రెస్ సారథ్యంలోని యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్ (యూడీఎఫ్) కూటమి కేరళలో గెలిచింది. 102 సీట్ల భారీ మెజారిటీని సాధించింది. ఇప్పుడు సీఎం సీటు కోసం జరుగుతున్న పోటీలో ప్రధానంగా ముగ్గురు అగ్రనేతల పేర్లు వినిపిస్తున్నాయి. వారే వి.డి.సతీశన్, కేసీ వేణుగోపాల్, రమేశ్ చెన్నితాల. కేసీ వేణుగోపాల్ ప్రస్తుతం కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి(సంస్థాగత వ్యవహారాలు) హోదాలో ఉన్నారు. పార్టీ హైకమాండ్‌లోని ముఖ్య నేతలతో ఆయనకు మంచి పరిచయాలు ఉన్నాయి. ప్రత్యేకించి అగ్రనేత రాహుల్ గాంధీతో సాన్నిహిత్యం ఉంది. దీనికి తోడు మాజీ కేరళ పీసీసీ అధ్యక్షుడు కె.సుధాకరన్ బహిరంగ మద్దతును ప్రకటించడంతో, రాష్ట్ర సీఎం రేసులో కేసీ వేణుగోపాల్ కూడా ఉన్నారనే టాక్ మొదలైంది. మాజీ సీఎంలు కే కరుణాకరన్, ఒమెన్ చాందీల బాటలోనే కాంగ్రెస్‌ను వ్యవస్థాగతంగా కేసీ వేణుగోపాల్ బలోపేతం చేస్తున్నారని ఇటీవలె కె.సుధాకరన్ వ్యాఖ్యానించారు. కేసీ వేణుగోపాల్ 2024 సాధారణ ఎన్నికల్లో కేరళలోని ఆలప్పుళ లోక్‌సభ స్థానం నుంచి గెలిచారు. లోక్‌సభకు ఎన్నికవ్వడానికి ముందు ఆయన రాజస్థాన్ నుంచి రాజ్యసభ సభ్యునిగా ఉండేవారు.

**ప్రతిపక్ష నేతగా రాణించిన వి.డి. సతీశన్**

2021 నుంచి కేరళ అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా వ్యవహరించిన వి.డి. సతీశన్ కూడా సీఎం రేసులో ఉన్నారు. ఈయన గత ఐదేళ్లుగా ప్రతిపక్ష నేత హోదాలో అధికార పక్ష వైఫల్యాలను ఎండగట్టారు. కాంగ్రెస్ పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారు. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో పరవూర్ అసెంబ్లీ స్థానం నుంచి వరుసగా ఆరోసారి ఘనవిజయం సాధించారు. కేరళ సీఎం పదవికి ఈయనే ప్రధాన పోటీదారు అని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. ఈ ఎన్నికల్లో కేరళ ప్రజలు ఇచ్చిన తీర్పు వి.డి. సతీశన్ నాయకత్వానికి ప్రత్యక్ష ఆమోదం లాంటిదని ఆయన మద్దతుదారులు, ముస్లిం లీగ్ వంటి ప్రధాన మిత్రపక్షాలు వాదిస్తున్నాయి. తనకు సీఎం పదవిని కేటాయించకుంటే, ఇతరత్రా మంత్రి పదవులను అంగీకరించ కూడదు అనే గట్టి వైఖరిని వి.డి.సతీశన్ తీసుకున్నట్లు తెలుస్తోంది.

**పాలనా, సంస్థాగత అనుభవం కలిగిన రమేశ్ చెన్నితాల**

సీఎం రేసులో బలమైన పోటీదారుగా నిలుస్తున్న మరో సీనియర్ నేత పేరు రమేశ్ చెన్నితాల. ఆయన గతంలో కేరళ రాష్ట్ర హోం మంత్రిగా, అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా (2016–2021), కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (కేపీసీసీ) అధ్యక్షుడిగా పనిచేశారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ)లో రమేశ్ చెన్నితాల శాశ్వత ఆహ్వానితుడిగా జాతీయ స్థాయిలో బాధ్యతలు నిర్వహిస్తున్నారు. మహారాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాలకు పరిశీలకుడిగా, ఇన్‌చార్జ్‌గా కూడా బాధ్యతలు చూస్తున్నారు. 2026 కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన హరిపాడ్ అసెంబ్లీ స్థానం నుంచి వరుసగా ఆరోసారి ఘనవిజయం సాధించారు.ఆయనకు దశాబ్దాల పరిపాలనా, సంస్థాగత అనుభవం ఉంది.

## విజయ్ ప్రమాణస్వీకారంపై క్లారిటీ ఇచ్చిన లోక్ భవన్

తమిళనాడులో రాజకీయాలు ఉత్కంఠభరితంగా మారాయి. ప్రభుత్వ ఏర్పాటు గవర్నర్ అంగీకారం తెలుపలేదని అంతకుముందు వార్తా కథనాలు వెలువడ్డాయి. 118 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉందని నిరూపించాలని గవర్నర్ విజయ్‌కు సూచించినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరిగింది. అయితే, ఆ వార్తలపై లోక్‌భవన్ తాజాగా ప్రెస్‌నోట్ విడుదల చేసింది. అందులో, ప్రభుత్వం ఏర్పాటుకు మెజారిటీ చూపాల్సిన అవసరాన్ని విజయ్‌కు గవర్నర్ వివరించారని పేర్కొంది. "ఇవాళ గవర్నర్ ఆర్లేకర్‌తో విజయ్ భేటీ అయ్యారు. మెజార్టీ కనిపించడం లేదని వివరించారు. మెజార్టీతోనే రావాలని గవర్నర్ సూచించారు" అని లోక్‌భవన్ అధికారిక ప్రకటనలో వెలువడింది.

అయితే, గవర్నర్ ఆహ్వానం మేరకే విజయ్ ఆయన్ను కలిసినట్లు తెలుస్తోంది. ఎన్నికల ఫలితాలు అనంతరం రెండు రోజుల వ్యవధిలో వీరి భేటీ జరిగడం ఇది రెండో సారి. ఇప్పటికే టీవీకేకు కాంగ్రెస్ మద్దతు ఇచ్చిన నేపథ్యంలో బుధవారం గవర్నర్‌తో టీవీకే చీఫ్ భేటీ అయ్యారు.

**లోక్‌భవన్ వెలుపల టీవీకే నిరసన**

మరోవైపు, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి విజయ్?ను అనుమతించాలని డిమాండ్ చేస్తూ, ుఠఖ కార్యకర్తలు లోక్ భవన్ వెలుపల ఆందోళన చేపట్టారు. దీంతో కొంతసేపు ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. మెజారిటీని నిరూపించుకోవడానికి లోక్?భవన్? సరైన వేదిక కాదని, శాసనసభ మాత్రమే సరైన స్థలమని టీవీకే కార్యకర్తలు అభిప్రాయపడ్డారు. ఎన్నికల్లో 108 మంది ఎమ్మెల్యేలను గెలుచుకొని తమ పార్టీ అతిపెద్ద పార్టీగా అవతరించిందని వారు గుర్తు చేశారు. టీవీకే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే విషయంలో, గవర్నర్? బీజేపీకి పక్షపాతంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.

## రాష్ట్రంలోని పలు జిల్లాల్లో అకాల వర్షం

ఆంధ్రప్రదేశ్ దిగువ ట్రోపో ఆవరణములో ఆగ్నేయ, నైరుతి గాలులు వీస్తున్నాయని దీని ప్రభావంతో మరో రెండు రోజులపాటు పలు జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. రేపు(శుక్రవారం) అల్లూరి సీతారామరాజు, పోలవరం, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, శ్రీసత్యసాయి, వైఎస్సార్ కడప, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. రైతులు వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రఖర్ జైన్ సూచించారు. ఉరుములతో కూడిన వర్షం పడేటప్పుడు పొలాల్లో పనిచేసే రైతులు, కూలీలు, పశుకాపరులు చెట్ల కింద నిలబడరాదని హెచ్చరించారు. మరోవైపు అల్లూరి జిల్లా జీకే వీధి మండలంలో రేపు తీవ్ర వడగాలులు వీచే అవకాశం ఉందని తెలిపారు. అల్లూరి జిల్లా ముంచింగిపుట్టు, పెదబయలు మండలాలు, తూర్పుగోదావరి జిల్లా గోకవరం, పోలవరం జిల్లా చింతూరు, కూనవరం, వర రామచంద్రాపురం, గుర్తేడు మండలాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని వెల్లడించారు. కొన్ని జిల్లాల్లో అక్కడక్కడా ఎండ ప్రభావం చూపే అవకాశం ఉందని తెలిపారు.మరోవైపు మంగళ, బుధవారాల్లో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో అకాల వర్షం కురిసింది. అనంతపురం జిల్లా తాడిపత్రిలో గాలివాన బీభత్సం సృష్టించింది. పలుచోట్ల భారీ ఈదురుగాలులకు విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. 25 సంవత్సరాల పైబడిన పెద్ద వృక్షాలు వేర్లతో సహా కూలిపోయాయి. విద్యుత్ స్తంభాలు పడిపోవడంతో అనేక ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడింది.

కొన్ని చోట్ల విద్యుత్ తీగలు నేలమీద పడకపోవడంతో ప్రమాదకర పరిస్థితులు తప్పాయి.పెద్ద వృక్షాలు కూలిపోయిన సమయంలో చుట్టుపక్కల ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఒక పెద్ద వృక్షం ప్రధాన రహదారిపై పడడంపై గాలి బీభత్సం ఉండడం రాకపోకలు నిలిచిపోవడం వలన పెను ప్రమాదం తప్పింది.

# రవాణా వ్యయం భారీగా తగ్గాలి

-మొదటిపేజీ తరువాయి

రోడ్, రైల్ కనెక్టివిటీ పెరగాలని సీఎం చంద్రబాబు తెలిపారు. రాష్ట్రానికి రూ. లక్ష కోట్లకు పైగా విలువైన 64 జాతీయ రహదారి ప్రాజెక్టులు వస్తున్నాయని తెలిపారు. అలాగే రూ.64 వేల కోట్ల విలువైన 624 రైల్వే ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయన్నారు. వీటితో పాటు రూ.2 లక్షల కోట్ల ప్రాజెక్టులు డీపీఆర్ దశలో ఉన్నాయన్నారు. ఎక్స్ ప్రెస్, లోకల్ ట్రైన్స్ లాంటి ప్రాజెక్టులు వస్తాయని 4 లేన్లతో రైల్వే మార్గాల విస్తరణ జరగబోతోందని వెల్లడించారు. ఆర్వోబీలు యుద్ధ ప్రాతిపదికన పూర్తి కావాలని చంద్రబాబు స్పష్టం చేశారు. లాజిస్టిక్స్ పార్కులు వస్తే పెద్ద ఎత్తున ఎకనామిక్ యాక్టివిటీ వస్తుందన్నారు. ఎల్?నినో ప్రభావంతో వర్షాలు తక్కువ పడే అవకాశం ఉందని దీనికి తగ్గట్టు కలెక్టర్లు ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వర్షాధార పంటలు, మెట్ట పంటలు, ఉద్యాన పంటలకు అనుగుణంగా నీటి ప్రణాళికలు చేసుకోవాలన్నారు. పశువులకు దాణాకు ఇబ్బంది లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చంద్రబాబు సూచించారు. గ్రీన్ కవర్ పెరగాలని అటవీ శాఖ దీనిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. స్థానిక ఎన్నికలను త్వరలో నిర్వహిద్దామని వెల్లడించారు. స్వచ్ఛ రథాల ద్వారా వ్యర్థాల సేకరణ స్వచ్ఛ రహదారుల శుభ్రతపై దృష్టి పెట్టండని అధికారులకు సూచించారు.

**స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్**

ఈ సందర్భంగా "ఆఫీస్ టెల్స్ యూ డేటా ఫీల్డ్ టెల్స్ యూ ట్రూత్" అనే విషయాన్ని అధికారులు గుర్తుపెట్టుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ అనేది నినాదాలకే పరిమితం కావొద్దని హితవుపలికారు. అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లడం తప్పనిసరి అని తేల్చిచెప్పారు. ఫలితాలు రాబట్టే దిశగా యంత్రాంగం పనితీరు ఉండాలన్నారు.

**సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ల సహాయంతో**

అలాగే సమాచార, పౌరసంబంధాలశాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఐ అండ్ పీఆర్ వ్యవస్థ పనిచేయకుండా కేవలం ఓ ఆభరణంలా తయారైందని మండిపడ్డారు. ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లేలా సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లను ఎందుకు ఉపయోగించుకోవడం లేదని ప్రశ్నించారు. స్థానికంగా ఉండే ఇన్‌ఫ్లూయెన్సర్ల సహాయంతో ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని దిశానిర్దేశం చేశారు. కొందరు అధికారుల పనితీరు అభివృద్ధిని అడ్డుకునేలా ఉండటం సరికాదన్నారు. పోడు వ్యవసాయాన్ని అడ్డుకుంటామంటే అరకులో కాఫీ పంట ఉంటుందా? అని సీఎం ప్రశ్నించారు. అధికారుల తమ తీరు మార్చుకొని అభివృద్ధికి ఊతమివ్వాలని హితవు పలికారు.

# ఏపీ జననాయకుడిగా లోకేష్

**విజయవాడ :** తెలుగుదేశం పార్టీలో నారా లోకేష్ ప్రాధాన్యత అందరికీ తెలిసిందే. ఆయన చంద్రబాబు తరువాత స్థానంలో ఉన్నారు. ఈ మధ్యనే ఆయనకు పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవిని కూడా ఇచ్చారు బాబు ఆయనతో ప్రమాణం చేయించారు. ఇక ప్రభుత్వంలో కీలక శాఖలను చూస్తున్న యువ మంత్రిగా ఉన్నారు. అలా పార్టీ ప్రభుత్వంలో లోకేష్ ప్రాధాన్యతమైన ప్రభావవంతమైన పాత్ర నిర్వహిస్తున్నారు. అయితే ఇది మాత్రమే సరిపోదని జనాలకు పార్టీ జనాలకు లోకేష్ మరింతగా కనెక్ట్ కావాల్సిన అవసరం ఉందని పార్టీ భావిస్తోంది అని అంటున్నారు. రాష్ట్రంలో చూస్తే పక్కా మాస్ లీడర్ గా లోకేష్ ని చూపించాలన్న వ్యూహం టీడీపీకి ఉందని అంటున్నారు. లోకేష్ ఇప్పటికే పార్టీ వారిని కలుస్తున్నారు. ప్రభుత్వంలో మంత్రులతో కూడా ఇంటరాక్ట్ అవుతున్నారు. ఎమ్మెల్యేలతో కూడా ఆయన కలసి మెలసి ఉంటున్నారు. క్యాడర్ కి దగ్గరగా ఉండడం చేస్తున్నారు. అయితే ఇది చాలదని అంత కంటే ఎక్కువగా జనంలో ఉండేలా ఒక బృహత్ కార్యక్రమం పార్టీ పెద్దలు డిజైన్ చేస్తున్నారు. అది ఎంతలా అంటే లోకేష్ పేరు జన బాహుళ్యంలో మారు మోగేలా అని అంటున్నారు. లోకేష్ యువగళం పాదయాత్ర సమయంలో తనలోని నాయకత్వ లక్షణాలను బయటపెట్టారు. దాంతో అందరూ ఆయనలోని కొత్త కోణాన్ని చూశారు అలా ఒకేసారి లోకేష్ పది మెట్లు ఎక్కేశారు. అయితే ఇపుడు పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ హోదాలో లోకేష్ మళ్ళీ జనంతో కనెక్ట్ కావాల్సి ఉందని భావిస్తున్నారు. ఇక నారా లోకేష్ విషయం తీసుకుంటే ఆయన 2023లో చేపట్టిన యువగళం పాదయాత్ర సూపర్ సక్సెస్ అయింది అంతకు ముందు ఆ తరువాత అన్నట్లుగా లోకేష్ పాత్రను మార్చేసింది. ఇక ఆ మీదట టీడీపీ కూటమి విజయం సాధించడం లోకేష్ ప్రభుత్వంలో మంత్రిగా ఉండడం గడచిన రెండేళ్ళలో తన సత్తాను తన శాఖలల నిరూపించుకోవడం వంటివి జరుగుతున్నాయి. అయితే ఈసారి అలా కాదు, 2029 ఎన్నికల నేపథ్యంలో లోకేష్ ఇంతకు ఇంత రాజకీయంగా రాటు తేలాలీ అంటే జనంలో నిత్యం ఉండేలా పార్టీ రాష్ట్ర స్థాయి పర్యటనలు కార్యక్రమాలు డిజైన్ చేస్తోంది అని అంటున్నారు ఫుల్ ఫోకస్ ఉండేలా : ఏపీలో చంద్రబాబుకు దిగ్గజ నేతగా పేరుంది. ఆయన వారసుడిగా లోకేష్ కి పార్టీలో ఎదురులేదు, యాక్సెప్టెన్స్ ఉంది. అయితే జనసామాన్యంలో కూడా దానికి బలమైన ఆమోదం అవసరం అన్నదే పార్టీ వ్యూహకర్తల భావనగా ఉంది. చంద్రబాబు తరువాత సిసలైన నాయకుడు పార్టీకే కాదు రాష్ట్రానికి రేపటి రాష్ట్ర భవిష్యత్తుకూ లోకేష్ అని ఏపీలోని ఆరు కోట్ల జనాలు అంతా ఆమోదించేలా ఉండాలీ అంటే లోకేష్ మరింతగా జనంలో ఉంటూ తన సత్తాను నిరూపించుకోవాల్సిన అవసరం ఉందని అంటున్నారు. దాని కోసమే పార్టీ ఒక భారీ యాక్షన్ ప్లాన్ ని రూపొందిస్తోంది అని అంటున్నారు. ఒక్క మాటలో చెప్పాలీ అంటే లోకేష్ మీదనే ఫుల్ ఫోకస్ ఉండేలా టీడీపీ పథక రచన చేస్తోంది అని అంటున్నారు. పార్టీ అధినేత వేరు, మంత్రిగా సామర్థ్యం వేరు, ఆరు కోట్ల మంది ఉన్న ఒక రాష్ట్రాన్ని నడిపించే అధినేతగా ఉండడం వేరు.

## హోర్ముజ్‌పై అమెరికా-ఇరాన్ మధ్య ఒప్పందం

ప్రపంచ దేశాలకు ఇదో గుడ్ న్యూస్. కొద్ది రోజులుగా మూసి ఉన్న హోర్ముజ్ జలసంధి త్వరలోనే తెరుచుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ జలసంధి విషయంలో అమెరికా, ఇరాన్ మధ్య ఒప్పందం తుది దశకు చేరుకున్నట్లు తెలుస్తోంది. అంతర్జాతీయ సంస్థల అంచనా ప్రకారం.. హోర్ముజ్ జలసంధి విషయంలో అమెరికా, ఇరాన్ మధ్య చర్చలు కొనసాగుతున్నాయి. ఈ అంశంపై గురువారం రెండు దేశాలు ఒక ఒప్పందానికి వచ్చినట్లు తెలుస్తోంది. హోర్ముజ్‌ను వీలైనంత త్వరగా, దశలవారీగా అందుబాటులోకి తేవాలని ఇరు దేశాలు నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఒకట్రెండు రోజుల్లోనే హోర్ముజ్ విషయంలో పూర్తి ఒప్పందం కుదిరి, జలసంధి అందుబాటులోకి వచ్చే అవకాశం కనిపిస్తోంది. అలాగే, ఇక్కడ చిక్కుకుపోయిన నౌకల్ని కూడా ప్రయాణించేందుకు అనుమతివ్వనున్నారు. ఇరాన్, అమెరికా మధ్య యుద్ధం ప్రారంభమైన ఫిబ్రవరి 28 నుంచి హోర్ముజ్ మూసి ఉన్న సంగతి తెలిసిందే. మధ్యలో కొన్ని గంటలు మాత్రమే హోర్ముజ్‌ను ఇరాన్ ఓపెన్ చేసింది. ఆ తర్వాత వెంటనే తిరిగి మూసేసింది. అనంతరం అమెరికా కూడా ఈ జలసంధిని దిగ్బంధించింది. ఈ మధ్య కాలంలో కొన్ని నౌకలకు మాత్రం అనుమతి లభించింది. ఇక, ఇక్కడ చిక్కుకుపోయిన నౌకల్ని విడిపించేందుకు అమెరికా ప్రాజెక్ట్ ఫ్రీడమ్ ప్రారంభించిన సంగతి తెలిసిందే. వాణిజ్య నౌకలకు రక్షణగా, అమెరికా యుద్ధ విమానాల్ని మోహరించాలనుకుంది. కానీ, ఇరాన్‌తో చర్చల్లో ముందడుగు పడటంతో ప్రాజెక్ట్ ఫ్రీడమ్‌ను ఆపేస్తున్నట్లు అమెరికా తెలిపింది. మరోవైపు ఇరాన్‌తో చర్చలు సానుకూలంగా సాగుతున్నాయని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. హోర్ముజ్ జలసంధి అందుబాటులోకి వస్తే అంతర్జాతీయంగా చమురు అందుబాటులోకి వస్తుంది.

## హోర్ముజ్ జలసంధి దాటిన 11భారత నౌకలు..

ఇరాన్--అమెరికా యుద్ధం ప్రారంభ మైనప్పటి నుంచి హోర్ముజ్ జలసంధిని మూసేసిన సంగతి తెలిసిందే. దీంతో ఇండియా సహా అనేక దేశాలకు చెందిన నౌకలు ఈ జలసంధి వద్దే చిక్కుకుపోయాయి. ఈ నేపథ్యంలో జలసంధిలో చిక్కుకుపోయిన భారత నౌకలపై కేంద్ర విదేశాంగ శాఖ ఒక ప్రకటన చేసింది. విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ దీనిపై ప్రకటన చేశారు. యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు 11 భారత నౌకలు జలసంధిని దాటాయని ఆయన వెల్లడించారు. ఇంకా 13 నౌకలు పర్షియన్ గల్ఫ్ వద్ద చిక్కుకుపోయినట్లు తెలిపారు. మిగిలన నౌకలు తిరిగి ఇండియా సురక్షితంగా చేరేందుకు నిరంతరం ప్రయత్నిస్తున్నట్లు జైశ్వాల్ చెప్పారు. ఈ విషయంలో ఇరాన్ అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నట్లు వెల్లడించారు. ఇరాన్‌తో చర్చలు, సంప్రదింపుల తర్వాత ఇండియా ఈ అంశంలో ముందడుగు స్థితిలోనే ఉందన్నారు. 11 నౌకలు హోర్ముజ్ నుంచి సురక్షితంగా ఇండియా చేరాయన్నారు. మిగిలిన నౌకల్ని కూడా ఇండియా రప్పించేందుకు ఇరాన్‌తో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు వెల్లడించారు. అంతర్జాతీయ చమురు రవాణాకు సంబంధించి హోర్ముజ్ జలసంధి అత్యంత కీలకం అనే సంగతి తెలిసిందే. హోర్ముజ్ మూసివేయడంతో అనేక దేశాలు చమురు సమస్యను ఎదుర్కొంటున్నాయి. ఈ సమస్య పరిష్కారం కోసం ఇండియా సహా అనేక దేశాలు ఎదురుచూస్తున్నాయి. ప్రస్తుతం అనేక దేశాలకు చెందిన నౌకలు ఇంకా అక్కడే చిక్కుకుపోయాయి.

# ఏ ఉగ్రస్థావరం సురక్షితం కాదు

పాకిస్థాన్‌లోని ఏ ఉగ్రవాద స్థావరం సురక్షితం కాదని 'ఆపరేషన్ సిందూర్' నిరూపించిందని, ఇది ముగింపు కాదని కేవలం ఆరంభం మాత్రమేనని భారత సైన్యం వెల్లడించింది. సరిహద్దు ఉగ్రవాదానికి మద్దతు ఇస్తున్న పాకిస్థాన్‌ను శిక్షించడానికి, గత అర్ధ శతాబ్దంలో భారతదేశం చేపట్టిన అత్యంత విస్తృతమైన పోరాట మిషన్‌గా అభివర్ణించింది. ఆపరేషన్ సిందూర్ నిర్వహించి ఏడాది పూర్తైన నేపథ్యంలో అందుకు సంబంధించిన వివిధ అంశాలను వివరిస్తూ త్రివిధ దళాల అధిపతులు జైపుర్‌లో సంయుక్త పత్రికా సమావేశం నిర్వహించారు.

**ఆపరేషన్ సిందూర్ ముగింపు కాదు ప్రారంభమని వెల్లడి**

ఆపరేషన్ సిందూర్ ప్రపంచవ్యాప్తంగా సైనిక వ్యూహాలకు కొత్త పాఠంగా నిలిచిందని డిప్యూటీ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్ అన్నారు. ఆపరేషన్ సిందూర్‌కు నేటితో ఏడాది పూర్తి అయిన వేళ మాట్లాడిన జనరల్ రాజీవ్, సమాచార, నిఘా, దీూఖీ, సైన్యం వంటి అన్ని విభాగాల మధ్య అద్భుతమైన సమన్వయం విజయానికి కారమణన్నారు. ఈ ఆపరేషన్‌లో బ్రహ్మోస్, ఆకాశ్‌తో సహా మరెన్నో స్వదేశీ ఆయుధాలు నిర్ణయాత్మక పాత్ర పోషించాయన్నారు. అత్యంత తక్కువ సమయంలో ఒక సంక్లిష్టమైన ఆపరేషన్‌కు ప్రణాళిక చేసి అమలు చేశామన్నారు. ఏ ఉగ్ర స్థావరం సురక్షితం కాదని ఆపరేషన్ సిందూర్‌తో స్పష్టమైన సందేశం ఇచ్చామని చెప్పారు. ప్రజలు, భద్రత, సార్వభౌమత్వాన్ని భారత్ కాపాడు కోగలదని వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్ ముగింపు కాదని, ప్రారంభమని జనరల్ రాజీవ్ ఉద్ఘాటించారు. "ఆపరేషన్ సిందూర్ జరిగి సరిగ్గా నేటికి ఏడాది పూర్తైంది. అప్పటి డీజీఎంవోగా దీనిని కేవలం ఒక సైనిక చర్యగా మాత్రమే కాకుండా, భారత్ వ్యూహాత్మక ప్రయాణంలో ఒక కీలక ఘట్టంగా భావిస్తున్నాను. ఆపరేషన్ సిందూర్‌తో భారత్ తన పాత పద్ధతులు, విధానాలను పక్కన పెట్టి ఖచ్చితత్వం, సమతుల్యత, స్పష్టమైన లక్ష్యంతో నియంత్రణ రేఖ వెంబడి, పాకిస్థాన్‌తో ఉన్న అంతర్జాతీయ సరిహద్దుల్లో ఉగ్రవాదాన్ని లక్ష్యంగా చేసుకుంది. ఇది ఒక దేశం ప్రదర్శించిన సంకల్పం, బాధ్యత, వ్యూహాత్మక సంయమనానికి నిదర్శనం."

**'13 పాకిస్థానీ విమానాలను ధ్వంసం చేశాం'**

ఆపరేషన్ సిందూర్ వాయుశక్తి ప్రాధాన్యాన్ని పునరుద్ఘాటించిందని అప్పటి వైమానిక కార్యకలాపాల డైరెక్టర్ జనరల్, ఎయిర్ మార్షల్ ఎ.కె. భారతి అన్నారు. ఆపరేషన్ సిందూర్ సందర్భంగా భారత బలగాలు 13 పాకిస్థానీ విమానాలను ధ్వంసం చేశాయని వెల్లడించారు. 11 ఎయిర్‌ఫీల్డ్‌లపై దాడి చేశామని, దీనికి సంబంధించిన రుజువులు అందరికీ అందుబాటులో ఉన్నాయని గుర్తు చేశారు. "మే 7న పాకిస్థాన్?లోని 9 ఉగ్రవాద శిబిరాలపై దాడి చేసి వాటిని ధ్వంసం చేశాము. దానికి సంబంధించిన రుజువులు అందరూ చూసేందుకు అందుబాటులో ఉన్నాయి. మొత్తం 11 ఎయిర్‌ఫీల్డ్‌లపై దాడి చేశాం. నేలపైన లేదా గాలిలో ఉన్న వారి 13 విమానాలను ధ్వంసం చేశాం. అందులో 300 కిలోమీటర్లకు పైగా రికార్డు దూరంలో ఒక అత్యంత విలువైన వైమానిక ఆస్తిని కూడా కూల్చాం." అని ఆయన అన్నారు. భారత సైనిక లేదా పౌర మౌలిక సదుపాయాలకు ఎలాంటి గణనీయమైన నష్టాన్ని కలిగిం చడంలో పాకిస్థాన్ విఫలమైందని స్పష్టం చేశారు. పాకిస్థాన్ పదేపదే చేస్తున్న అబద్ధపు ప్రచారాలను తోసిపుచ్చారు.

## పిఠాపురంలో జనసేనదే పైచేయి

-మొదటిపేజీ తరువాయి

ఉంది. ఇందులో భాగంగానే పిఠాపురంలో చోటు చేసుకుంటున్న వరుస వివాదాలకు సంబంధించి తెదేపా అధినేత చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా ఉన్న ఎస్‌వీఎస్ఎన్ వర్మను తప్పించారు. అక్కడ పార్టీ వ్యవహారాల కోసం వీలైనంత త్వరగా ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు పార్టీ కసరత్తు ప్రారంభించింది. తెలుగుదేశం పార్టీ ఏ నిర్ణయం తీసుకున్నా పూర్తిగా సహకరిస్తానని పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ వెల్లడించారు.

## సింగపూర్ తరహా అభివృద్ధికి ప్రణాళికలు

-మొదటిపేజీ తరువాయి

ముఖ్యమంత్రి నిర్దేశించిన ప్రాజెక్టులపై ఎక్కువ ఖర్చు పెట్టాలన్నారు. ప్రజలకు ఫలితాలను చూపించేలా పని చేయాలన్నారు. బడ్జెట్?ను దాటి ప్రతిపాదనలు చేయటం సరికాదని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితులకు అనుగుణంగా ఏ ప్రాజెక్టులు అవసరమో దానిపై దృష్టి పెట్టాలని మంత్రి పయ్యావుల కేశవ్ సూచించారు.

**500 రకాల సేవలు**

సింగపూర్ తన పనులను చాలా ఖచ్చితంగా, సమన్వయంతో చేయడంలో మేటి అని మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రశంసించారు. ఆంధ్రప్రదేశ్ తనకున్న విస్తృతమైన వ్యవస్థను, సింగపూర్ లాంటి ఖచ్చితత్వంతో కలిపి ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో మంత్రి అనగాని సత్యప్రసాద్ సింగపూర్ పర్యటన అనుభవాలను పంచుకున్నారు. మనం 500 రకాల సేవలను అందిస్తున్నప్పటికీ సింగపూర్ లాగా వాటన్నింటినీ ఒకే చోట, సులభంగా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న బలమైన వ్యవస్థలైన ఆర్టీజీఎస్, మీ భూమి, సింగిల్ డెస్క్ వంటి వాటిని సింగపూర్ మాదిరి ఒకదానితో ఒకటి అనుసంధానించాలి. ఏపీ ప్రభుత్వం పరిశ్రమలకు వేగంగా అనుమతులు ఇస్తున్నప్పటికీ సింగపూర్ ప్రభుత్వం మాదిరి పరిశ్రమలు రాక ముందే భూమిని, మౌలిక వసతులను సిద్ధం చేసి ఉంచేలా పని చేయాలి. ఏపీలో ప్రభుత్వ శాఖలు, జిల్లా పరిపాలన పటిష్ఠంగా ఉన్నప్పటికీ సింగపూర్ లాగా అన్ని శాఖలు సమన్వయంతో కలిసి పని చేసేలా చూసుకుంటే మంచి ఫలితాలు దక్కుతాయి.'

సీఎం సూచనలు: మంత్రుల సింగపూర్ పర్యటనపై జిల్లా కలెక్టర్ల సమావేశంలో ఇచ్చిన ప్రజెంటేషన్ తదితర అంశాలపై ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. నేర్చుకోవటం అనేది నిరంతర ప్రక్రియ, అత్యుత్తమ విధానాలు ఎక్కడున్నా అమలు చేస్తే మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు. సింగపూర్?లో అనుసరిస్తున్న పాలనా విధానాలు అక్కడి ప్రజల విశ్వాసాన్ని దక్కించుకున్నాయన్నారు. సింగపూర్?లోని అత్యుత్తమ విధానాలను తీసుకుని ఓ జిల్లాను మోడల్?గా అభివృద్ధి చేద్దామని సూచించారు. సింగపూర్ విధానాల అమలుకు 90 రోజుల యాక్షన్ ప్లాన్ తయారు చేసి పర్యవేక్షణ చేయాలన్నారు. 'నేను కాదు మనం' అనే విధానంలో ముందుకు వెళ్దాం, ఈ విధానం ఇవాళ్టి నుంచి తనతో మొదలవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు.ద

## రిసార్ట్‌కు 28మంది అన్నాడీఎంకే ఎమ్మెల్యేలు

తమిళనాడులో నూతన ప్రభుత్వ ఏర్పాటుపై సందిగ్ధత నెలకొనడంతో అన్నాడీఎంకే తమ ఎమ్మెల్యేలను పుదుచ్చేరిలోని రిసార్టుకు తరలించింది. సుమారు 28 మంది ఏఐఏడీఎంకే ఎమ్మెల్యేలకు వసతి కల్పించినట్లు తెలుస్తోంది. ఈ ఎమ్మెల్యేలు అన్నాడీఎంకే సీనియర్ నాయకుడు సి.వి. షణ్ముగం మద్దతుదారులని వార్తలు వస్తుండటంతో రాజకీయ వర్గాల్లో అనేక ఊహాగానాలకు దారితీసింది. కాగా, అన్నాడీఎంకే తరఫున ఎన్నికైన 47 మంది ఎమ్మెల్యేల్లో కొంత మంది విజయ్ నేతృత్వంలోని టీవీకేకు మద్దతిచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని తమిళనాడు మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి.

**పవర్ షేరింగ్‌పై కూడా చర్చలు!**

ప్రభుత్వ ఏర్పాటు కోసం టీవీకేకు మద్దతు ఇచ్చే విషయంపై ఏఐఏడీఎంకే నాయకులతో తమిళనాడు మాజీ మంత్రి, టీవీకే నేత కేఏ సెంగోట్టయ్యన్‌తో సహా పార్టీ సీనియర్ నేతలు చర్చలు జరుపుతున్నారని తెలుస్తోంది. పవర్ షేరింగ్?పై కూడా చర్చలు జరుగుతున్నాయని సమాచారం. దీని ప్రకారం సీవీ షణ్ముగంకు కీలక మంత్రి పదవులతో పాటు ఉప ముఖ్యమంత్రి పదవిని కూడా ఆఫర్ చేసే అవకాశం ఉందని వర్గాలు తెలిపాయి. ఈ క్రమంలోనే 28 మంది ఎమ్మెల్యేలను పుదుచ్చేరిలోని ప్రైవేట్ రిసార్ట్‌కు తరలించడంతో రాజకీయ ఊహాగానాలు మరింత బలాన్ని చేకూర్చాయి. కాగా, ఈ రిసార్ట్?ను అన్నాడీఎంకే చీఫ్ పళనిస్వామి సన్నిహితుడు సీవీ షణ్ముగం బుక్ చేసినట్లు తెలుస్తోంది. రానున్న రోజుల్లో మరిన్ని గదులు బుక్ చేయనున్నట్లు సమాచారం.

**పార్టీ నాయకత్వంలో విభేదాలు**

మరోవైపు విజయ్ నేతృత్వంలోని టీవీకేకు మద్దతు ఇచ్చే ప్రతిపాదనకు ఏఐఏడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి కే పళనిస్వామి అంగీకరించకపోవడంతో పార్టీ నాయకత్వంలోని కొన్ని వర్గాల్లో విభేదాలు తలెత్తినట్లు తెలుస్తోంది. కొత్త ప్రభుత్వంలో కీలక పదవులు తీసుకుని టీవీకేకు మద్దతు ఇవ్వడానికి సీవీ షణ్ముగం, ఓఎస్ మణియన్‌తో సహా పలువురు నాయకులు సుముఖంగా ఉన్నారని సమాచారం. అయితే, ప్రభుత్వ ఏర్పాటు ప్రక్రియకు సంబంధించి సుప్రీం కోర్టు లేదా హైకోర్టును ఆశ్రయించడం ద్వారా చట్టపరమైన మార్గాలను అన్వేషించాలని టీవీకే భావిస్తోంది. తిరిగి ఎన్నికలకు వెళ్లే అవకాశాన్ని కూడా కొందరు నాయకులు సూచించారని వర్గాలు తెలిపాయి. ఇదిలా ఉండగా, గురువారం చెన్నైలోని లోక్?భవన్?లో తమిళనాడు గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్‌ను టీవీకే అధినేత విజయ్ మరోసారి కలిశారు. మెజారిటీని చూపించి, మద్దతు ఇస్తున్న ఎమ్మెల్యేల జాబితాను సమర్పించాలని విజయ్‌ను గవర్నర్? కోరారని లోక్?భవన్ వర్గాలు తెలిపాయి. ఈ సందర్భంగా ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన మ్యాజిక్ ఫిగర్?పై స్పష్టత ఇవ్వాలని గవర్నర్ కోరినట్లు పేర్కొన్నాయి. అంతకుముందు పార్టీలో ఎలాంటి విభేదాలు, చీలికలు లేవని ఏఐఏడీఎంకే అధికార ప్రతినిధి సత్యన్? స్పష్టం చేశారు. అలాగే, ఏఐఏడీఎంకే, టీవీకే వర్గాల మధ్య చర్చలు జరిగాయని చెప్పారు. అయితే, హైకమాండ్? నిర్ణయం కోసం వేచి ఉండాలని చెప్పారు. ప్రభుత్వ ఏర్పాటుకు మద్దతు కోసం టీవీకే పార్టీ ప్రధాన కార్యదర్శి ఎన్. ఆనంద్ బుధవారం ఏఐఏడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి కె. పళనిస్వామితో సమావేశమ య్యారు. ఆయనతో పాటు ఇతర సీనియర్ టీవీకే నాయకులు కూడా ఏఐఏడీఎంకే ప్రధాన కార్యదర్శిని కలిశారు. తమిళనాడులోని 234 అసెంబ్లీ స్థానాల్లో టీవీకే పార్టీ 108 సీట్లను కైవసం చేసుకుని అతిపెద్ద పార్టీగా నిలిచింది. డీఎంకే 59, అన్నాడీఎంకే 47 స్థానాలు గెలుచుకున్నాయి. అయితే విజయ్ ప్రభుత్వ ఏర్పాటుకు మరో 10 స్థానాలు కావాల్సి ఉంది. తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత విజయ్ ఇప్పటికే ఐదుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేల మద్దతును పొందారు. కానీ తమిళనాడు అసెంబ్లీలో మెజారిటీ మార్కును చేరుకోవడానికి ఇంకా ఆరుగురు శాసనసభ్యుల మద్దతు అవసరం ఉంది.

పెన్ పవర్
MARKAPURAM మార్కాపురం
మార్కాపురం - ప్రకాశం

# రాయితీపై సాగు పరికరాలు

**కందుకూరు పెన్ పవర్, మే 7**

రైతులకు రాయితీపై ప్రభుత్వం సాగు పరికరాలు అందజేస్తుందని మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ రహీం తెలిపారు. మండల వ్యవసాయాధికారి కందుకూరు కార్యాలయం లో రైతు సేవా కేంద్రాల సిబ్బంది కి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ప్రస్తుతం వ్యసాయ యాంత్రీకరణ పథకం కింద మండలానికి 53 వివిధ రకాల వ్యవసాయ యంత్ర పరికరాలు మంజూరైనట్లు తెలిపారు. ఇందుకుగాను 21.09 లక్షల నిధులు కేటాయించినట్లు తెలిపారు. అవసరమైన రైతులు ఆన్లైన్ విధానం లో తామే నేరుగా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈ ప్రక్రియలో రైతులకు అవసరమైన సహాయాన్ని రైతు సేవా కేంద్రాల సిబ్బంది అందిస్తారని తెలిపారు. లబ్ధిదారులను ఆన్లైన్ లాటరీ



పద్ధతిలో ఎంపిక చేయడం జరుగుతుందని వివరించారు.

# హోరాహోరీగా సాగిన జాతీయ స్థాయి పశు ప్రదర్శన

## ప్రశాంతంగా ముగిసిన పశు ప్రదర్శ -రెండవ రోజు ఉత్సాహంగా సాగిన ఎడ్ల పందాలు

## పందాల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం

## కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపిన సతీష్,రాజ







**పీసీపల్లి, పెన్ పవర్ మే 07**

శ్రీ శ్రీ శ్రీ పాలేటిగంగమ్మతల్లి తిరునల శుభ సందర్భంగా అఖిలభారత ఒంగోలు జాతి జాతీయ స్థాయి బండలాగుడు పోటీలు మాజీ సొసైటీ ప్రెసిడెంట్ కీర్తిశేషులు నల్లూరు తిరుపతి నాయుడు వారి అల్లుడు మాజీ సర్పంచ్ కీర్తిశేషులు చెరుకూరి వెంకటస్వామి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం రెండో రోజు కూడా ఉత్సాహంగా జరిగాయి. మార్కాపురం జిల్లా పీసీ పల్లి మండలంలోని పెద అలవలపాడు పంచాయతీ పరిధిలోని వెంగళాపురం 5 ,6 తేదీల్లో ఘనంగా నిర్వహించారు. సీనియర్స్ విభాగం విజేతల వివరాలు బుధవారం నిర్వహించిన సీనియర్ విభాగంలో పాల్గొనేందుకు ఎడ్ల జతలు వచ్చాయి.

1వ బహుమతి విజేత: ఆర్కే బుల్స్ అత్తోట శిరీష చౌదరి , శివకృష్ణ చౌదరి వేటపాలెం చుండూరు మండలం బాపట్ల జిల్లా సమరసింహ ఢ డాన్ 4 వేల అడుగుల దూరం లాగి ప్రథమ స్థానంలో నిలిచి యూనికాన్ బైక్ గెలుచుకున్నాయి.

2వ బహుమతి విజేత: పివిఎస్ఆర్ బుల్స్ పావులూరి విరస్వామిచౌదరి బలికురవ ప్రకాశం జిల్లా(వరదఢబొడిది 3802.08 దూరం లాగి హోండా షైన్ బైక్ ను గెలుచుకున్నాయి.

3వ బహుమతి విజేత: తిండి నక్షత్ర రెడ్డి బుడిచెర్ల గ్రామం మార్కాపురం జిల్లా3,756 దూరం లాగి హోండా స్కూటి గెలుచుకున్నాయి.

4.వ బహుమతి విజేత: ఆర్కే బుల్స్ అత్తోట శిరీష చౌదరి శివకృష్ణ చౌదరి వేటపాలెం చుండూరు మండలం బాపట్ల జిల్లా (జయసింహ ఢ వీర సింహ) ఎడ్లు 3751.6 అడుగుల దూరం లాగాయి. , నందమూరి తారక రామారావు ఎడ్లు ముక్కెన కోటేశ్వరరావు 3537.05 లాగి ఐదవ స్థానంలో నిలిచాయి. బొరెడ్డి కేశవరెడ్డి పెద్దకోటాల నంద్యాల జిల్లా సాంబశివరెడ్డిఢవీరనసింహారెడ్డి జత 3503.05 లాగి ఆరవ స్థానంలో నిలిచాయి. ఎంవిఎస్ ఆర్ బుల్స్ మార్తల వెంకటసుబ్బారెడ్డి, రంగసాయిపల్లె, కడప జిల్లా వారి ఎడ్లు ఏడవ స్థానం లో, ఏవిఆర్ అండ్ ఎల్ఎన్ఎన్ ఎస్ బుల్స్ లక్కునాగశివశంకర్ జె.సి.అగ్రహారం మార్కాపురం జిల్లా అక్కినేని ముక్కుని సత్య చౌదరి గారు బోడిది అండ్ మహదేవ్ ఎనిమిదవ స్థానంలో నిలిచారు. బావికాటి బోడెన్న వెనిగండ్ల గ్రామం, కర్నూలు జిల్లా తొమ్మిదివ స్థానం లో మరియు, తిండి నక్షత్ర రెడ్డి బుడిచెర్ల గ్రామం మార్కాపురం జిల్లా..2755 అడుగుల దూరం లాగి పదవ స్థానం, లో నిలిచారు. ఎల్ఎన్ఎన్ ఎస్ లక్కు నాగ శివ సాయి సాత్విక్ గారు 2519.6 అడుగుల దూరం లాగి పదకొండవ స్థానంలో నిలిచారు. వివిధ జిల్లాల నుంచి వచ్చి ఎడ్ల పందాల్లో పాల్గొన్ని కార్యాన్ని దిగ్విజయంగా జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికి ఎడ్ల ప్రదర్శన నిర్వాహకులు మురుగుమ్మి ఎంపీటీసీ సభ్యులు చెరుకూరి సతీష్ కుమార్, రావి రాజా లు ప్రతి ఒక్కరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

# నిరంతరం ప్రజాసేవలో టీడీపీ నాయకులు

## ఎమ్మెల్యేకు ధన్యవాదాలు చెబుతున్న ప్రజలు



**ఉలవపాడు, పెన్ పవర్, మే 07**

ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాలతో కూటమి ప్రభుత్వ పాలనను నిరంతరం ప్రజల్లోకి తీసుకొని వెళుతూ, ప్రజా సమస్యలకు పరిష్కారమార్గం చూపుతూ వీరేపల్లి గ్రామ టీడీపీ నాయకులు ముందుకు సాగుతున్నారు. ముఖ్యంగా నూతన రేషన్ కార్డులు, నూతన ఆధార్ కార్డుల నమోదు, ప్రజలకు ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు వారి ఆర్థిక పరిస్థితికి భరోసా ఇస్తున్న సీఎంఆర్ఎఫ్ ఫండ్ వంటి విషయాలలో ఎప్పటికప్పుడు గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యలకు పరిష్కారమార్గం చూపుతూ, సమస్యలు తీరని వాటికి ఎమ్మెల్యే సహకారంతో పరిష్కరిస్తున్నారు. ప్రభుత్వ పథకాలపై పూర్తిగా అవగాహన లేని గిరిజన కాలనీలలో ఎప్పటినుంచో పెండింగ్ లో ఉన్న పలు ధ్రువపత్రాలను స్థానిక టీడీపీ నాయకులు ప్రత్యేక చొరవ చూయించి పరిష్కరించడం జరిగినదని వారు తెలిపారు. ఈ మధ్య కాలంలో మద్దిరాల కృష్ణవేణికి సీఎంఆర్ఎఫ్ చెక్కును ఎమ్మెల్యే చేతులమీదుగా అందించగా, పోట్లూరు అనిత, పాముల నాగమణికి నూతన రేషన్ కార్డులు మంజూరు కాగా, వాటిని స్థానిక నాయకులు లబ్ధిదారులకు పంపిణీ చేసి, రేషన్ అందించారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాలమేరకు ప్రజాసమస్యల పరిష్కారానికై నిరంతరం అందుబాటులో ఉంటున్నామని, ఎమ్మెల్యేకు, కూటమి ప్రభుత్వానికి మంచిపేరు తెచ్చేలా కృషిచేస్తున్నామని స్థానిక టీడీపీ నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు లక్కంరాజు



నరేష్, టీడీపీ నాయకులు మోదుగుల గురవయ్య, కాకర్లపూడి ఆదినారాయణ, గొల్లపూడి వెంకట సత్య ప్రభాకర్, ఎండ్లూరి నతానియేలు, దోనెంపూడి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మాపురం పంచాయతీని పరిశీలించిన జిల్లా పంచాయతీ ఆఫీసర్

## ఎమ్ వెంకటేశ్వరరావు



**గిద్దలూరు పెన్ పవర్ మే 7**

గిద్దలూరు మండలం తిమ్మాపురం గ్రామపంచాయతీ ని గురువారం జిల్లా పంచాయతీ అధికారి ఎం. వెంకటేశ్వరరావు తిమ్మాపురం గ్రామపంచాయతీ ని సందర్శించారు. ఈ సందర్భంగా ఇంటి పన్ను వసూలు స్వచ్ఛ రథంజల ధార – జల హారతిపారిశుధ్యం పరిశీలనజల సురక్ష మిషన్ ఇంటి పన్ను వసూలు ను పరిశీలించారు కమిషనర్, పంచాయతీరాజ్ ఆదేశాల మేరకు అన్ని గ్రామ పంచాయతీలలో ఈ నెల ఒకటి నుంచి ఈనెల చివరి ఇంటి పన్ను చెల్లించిన వారికీ 5 శాతం రాయితీ ఇవ్వబడుతుందన్నారు. స్వచ్ఛ రథం క్యాంపెయిన్ గురువార నిర్వహించారు. స్వచ్ఛ రథం కార్యక్రమం లో భాగంగా ప్రతి ఇంటికి తిరిగి పొడి చెత్త సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌరవ జిల్లా పంచాయతీ అధికారి శ్రీ ఎం. వెంకటేశ్వరరావు పాల్గొని ప్రజలను ప్రోత్సహించారు. జల సురక్ష మాసం లో భాగంగా గెజి ఎల్ ఎస్ ఆర్ మరియు ఓ హెచ్ ఎస్ ఆర్ ట్యాంక్లను పరిశీలించారు. ట్యాంక్ ల చుట్టూ పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ చేత వాటర్ టెస్ట్ చేయించారు.గ్రామంలో సేకరించిన పొడి చెత్తకు బదులుగా ప్రజలకు నిత్యావసర సరుకులు అందజేశారు.ప్లాస్టిక్ బాటిల్స్ కేజీల పుస్తకాలు 12 కేజీలు ఐరన్ 4 కేజీలుగాజు బాటిల్స్ 17 కేజీలు అట్టముక్కలు 13 కేజీలు న్యూస్ పేపర్స్ 4 కేజీలు మొత్తం 53 కేజీ కేజీలు సేకరించారు .గ్రామ ప్రజలు పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ప్రతి ఇంట్లో తడి చెత్త పొడి చెత్త వేర్వేరుగా ఉంచాలని ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణాన్ని రక్షించాలన్నారు.స్వచ్ఛ రథం వచ్చినప్పుడు తప్పనిసరిగా చెత్తను అందించాలని. గ్రామాన్ని చెత్తరహితంగా మార్చేందుకు అందరూ సహకరించాలని కోరారు.పిల్లలలో కూడా పరిశుభ్రతపై అవగాహన కల్పించాలన్నారు. చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా డస్ట్బిన్లలో వేయాలని. పొడి చెత్తను రీసైక్లింగ్ ద్వారా ఆర్థిక ప్రయోజనాలు పొందవచ్చుఅన్నారు. అన్ని మండలాలలో స్వచ్ఛ రథం కార్యక్రమం ద్వారా పర్ ఆదాయం కేంద్రం విజిట్ చే గ్రామాన్ని చెత్తరహితంగా మార్చేందుకు అందరూ సహకరించాలని కోరారు. పిల్లలలో కూడా పరిశుభ్రతపై అవగాహన కల్పించాలన్నారు. చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా డస్ట్బిన్లలో వేయాలి. పొడి చెత్తను రీసైక్లింగ్ ద్వారా ఆర్థిక ప్రయోజనాలు పొందవచ్చు అని తెలియజేశారు. అన్ని మండలాలలో స్వచ్ఛ రథం కార్యక్రమం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు ఆదాయం కూడా పొందవచ్చు అని వివరించారు.చెత్త నుండి సంపద తయారి కేంద్రం విజిట్ చేసినప్పుడు ఎటువంటి కార్యకలాపాలు చేయకపోవడం వలన షో కాజ్ నోటీసు జారీ చేయాలని డిప్యూటీ ఎంపీడీవో ను ఆదేశించారు. సచివాలయంలో అందరూ గ్రామ నాయకులతో సిబ్బందితో సమావేశం నిర్వహించి, ఇంటి పన్ను చెల్లించడం , గ్రామ పరిశుభ్రత గురించి, స్వచ్ఛ రథం , ఎలక్షన్ వార్డు హౌస్ హోల్డ్ మ్యాపింగ్, జనాభా గణన, స్వామిత్వ గురించి ఇంకా అనేక విషయాలు గురించి వివరించారు మాట్లాడడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కె.సీతారామారావు డిప్యూటీ ఎంపీడీఓ బి.రమేష్ బాబు , పిడిఓ వెంకట రత్నం, గ్రామ నాయకులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్,సచివాలయం సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# వ్యవసాయం లో అధిక దిగుబడులకు విచ్చలవిడిగా రసాయన ఎరువులు వాడ వద్దు

**గిద్దలూరు పెన్ పవర్ మే 7**

ఈ ఆధునిక వ్యవసాయంలో అధిక దిగుబడుల కోసం రైతులు విచ్చలవిడిగా రసాయన ఎరువులు వాడుతున్నారు అందువలన భూసారం రోజు రోజు కి దెబ్బతింటుంది అందువలన దిగుబడులు తగ్గడమే కాకుండా మనం తినే ఆహారం , భూమి కలుషితం అవుతున్నాయని,. దీని నివారణకు ప్రస్తుతం వ్యవసాయ శాఖ ద్వారా 50శాతం రాయితీ పై పచ్చిరొట్టె విత్తనాలైన జీలుగలు, జనుములు , పిల్లిపెసరలు పంపిణీ చేస్తున్నారని , కావలసిన రైతులు మీ పరిధిలోని రైతు సేవా కేంద్రం లో గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించి మీ ఆధార్ కార్డు, పట్టాదారు పాసుబుక్ , ఫోన్ నంబర్ తీసుకొని వెళ్లి మీకు కావలసిన విత్తనాలు పొందవచ్చునని మండల వ్యవసాయాధికారి విజయభాస్కర్ రెడ్డి తెలిపారు. ఈ సంవత్సరం గిద్దలూరు మండలం కి 15 క్వింటాళ్ళ జీలుగలు, 15 క్వింటాళ్ళ జనుములు, 20 క్వింటాళ్ళ పిల్లిపెసరలు కేటాయించడం జరిగిందన్నారు. జీలుగలు పూర్తి ఖరీదు క్వింటా కి రూ. 16000/- సబ్సిడీ రూ. 8000/- రైతు కట్టవలసిన మొత్తం రూ. 8000/-, జనుములు పూర్తి ఖరీదు



క్వింటా కి రూ. 15400/- సబ్సిడీ రూ. 7700/- రైతు కట్టవలసిన మొత్తం రూ. 7700/-, పిల్లిపెసరలు పూర్తి ఖరీదు క్వింటా కి రూ. 19600/- సబ్సిడీ రూ. 9800/- రైతు కట్టవలసిన మొత్తం రూ.9800/-. అన్నారు. ఈ ఆధునిక వ్యవసాయంలో రోజురోజుకు కూలీలు బెడద ఎక్కువగా ఉండటం వలన వ్యవసాయం లో ఆధునిక యంత్రాలు ఉపయోగించుట వలన తక్కువ సమయంలో ఎక్కువ పని పూర్తి చేయుటకు వ్యవసాయ యంత్ర పరికరాలు 40 శాతం 50 శాతం సబ్సిడీ పై అందిస్తున్నామన్నారు. ప్రస్తుతం గిద్దలూరు మండలం కి 21.1 లక్షల బడ్జెట్ కేటాయించడం జరిగిందని. యంత్ర పరికరాలు కావలసిన రైతులు నేరుగా పోర్టల్ ద్వారా ఈనెల 19 లోపు అప్లై చేసుకోవచ్చునన్నారు. తర్వాత ఆ అప్లికేషన్స్ అన్ని ఇంచార్జి మినిస్టర్ వద్దకు వెళ్లి స్రూటిని చేసిన తర్వాత జాయింట్ కలెక్టర్ దగ్గర లాటరీ పద్ధతిలో జాబితాని ఎంపిక చేయడం జరుగుతుందని, ఆ తర్వాత ఎంపిక కాబడిన రైతులు రైతు కట్టవలసిన మొత్తం ఆన్లైన్ ద్వారా జమ చేయవలెనన్నసరు. ట్రాక్టర్లు, ట్రాక్టర్ కి సంబంధించిన పరికరాలు, తైవాన్ స్ప్రేయర్స్, పవర్ టీల్లర్స్ మొదలైనవి సబ్సిడీ లో ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతులు ఈ అవకాశన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# రైతులకు సబ్సీడీపై వ్యవసాయ యంత్ర పరికరాలు

## ఎంఏవో రవి కుమార్ -సద్వినియోగం చేసుకోవాలని పిలుపు.

## పోర్టల్‌లో నమోదు చేసుకోవాలన్న వ్యవసాయశాఖ.

**గుడ్లూరు, పెన్ పవర్, మే 07:**

గుడ్లూరు మండలంలో ఉన్న 13 రైతు సేవా కేంద్రాల పరిదిలోని రైతులకు వ్యవసాయశాఖ అధికారులు సబ్సిడీ పరికరాలపై అవగాహన కల్పించారు. వ్యవసాయ శాఖ ఎస్.ఎం.ఏ.ఎం 2025-26 పథకం క్రింద ట్రాక్టర్ , ట్రాక్టర్ పనిముట్లు, అనగా ట్రాలీ , గొర్రు,నాగలి, రోటవేటర్, విత్తనపు గొర్రు మరియు మందు పిచికారీ పరికారాల కొరకు గుడ్లూరు మండలానికి 14 లక్షల 52 వేల రూపాయలు కేటాయించడం జరిగినదని మండల వ్యవసాయశాఖ అధికారి రవికుమార్ తెలిపారు. ఈ పరికరాలు రైతులు రాయితీ మీద పొందవచ్చునన్నారు. జనరల్, బీసీ, 5ఎకరాలకు పైబడి పొలం కలిగిన రైతులకు 40% రాయితీ మరియు ఎస్.సీ, ఎస్.టీ మరియు మహిళా రైతులకు 50% రాయితీ ఇవ్వబడుతుందన్నారు. ఈ పరికరాలు కావలసిన రైతులు స్వయముగా కానీ లేదా గ్రామ వ్యవసాయ లేదా గ్రామ ఉద్యాన సహాయకుల సహకారముతో కానీ పోర్టల్ నందు దరకాస్తు చేసుకోవచ్చునన్నారు. దరకాస్తుకు చివరితేది ఈనెల అనగా మే 15, లబ్దిదారులను జిల్లాస్థాయిలో లాటరీ పద్దతి ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. లాటరీ పద్దతి మే 23 నుండి 25 వరకు నగదు చెల్లింపులు మే 26 నుండి జూన్ 9 వరకు పరికరాలు సరఫరా జూన్ 26 వరకు, సబ్సీడీ జూన్ 30 న జరుగుతుంది. పరికరములు కావలసిన రైతులు త్వరితగతిన పోర్టల్ లో నమోదు చేసుకోవాలని ఎం.ఏ.ఓ మనవి చేశారు. మరిన్ని వివరములకొరకు గ్రామ వ్యవసాయ లేదా గ్రామ ఉద్యాన సహాయకులను సంప్రదించవలసినదిగా మనవి. పోర్టల్ ఈసీడ్.ఏపీ. గోవి.ఇన్/ఎఫ్.ఎం ద్వారా నమోదు చేసుకోవాలని, ఐడీ, పాస్వర్డ్ లేకుండా నమోదు చేసుకోవచ్చునన్నారు. దీనికి గాను రైతులు ఆప్షన్ సెలెక్ట్ చేసుకొని , రిజిస్ట్రేషన్ సెలెక్ట్ చేసుకొని నమోదు చేసుకోవచ్చునన్నారు. మీకు కావలసిన వ్యవసాయ యంత్ర పరికరాలు మరియు సదరు కంపెనీ వివరాలు




పోర్టల్ నందు అందుబాటులో ఉన్నాయని ఎంఏవో రవి కుమార్ తెలియజేశారు.

# విజ్ఞాన తరగతుల్లో విద్యార్థిని విద్యార్థులకు జ్యూస్, స్వీట్లు పంపిణీ

**సి ఎస్ పురం, పెన్ పవర్ మే 7**

మండల కేంద్రంలోని సి ఎస్ పురం శాఖ గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన తరగతులు విద్యార్థులకు విజ్ఞానంతో పాటు సాంస్కృతిక అవగాహనను కల్పిస్తున్నాయి. శాఖ గ్రంథ పాలకుడు ఆళ్ల భాస్కర్ రావు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో జాతీయ గీతం రూపకర్త, విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ గురించి విద్యార్థినీ విద్యార్థులతో మాట్లాడుతూ జాతీయ గీతం రూపకర్త విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ భారతదేశానికి గొప్ప కవి రచయిత తత్వవేత్తగా గుర్తింపు పొందారని, భారత జాతీయ గీతం జనగణమన రచించిన మహానీయుడిగా దేశ చరిత్ర నిలిచిపోయారని అలాగే సాహిత్య రంగంలో విశిష్ట సేవలు అందించి నోబెల్ బహుమతి అందుకున్నారని , ఆయన రచనలు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందాయని అన్నారు విద్యార్థులకు రవీంద్రనాథ్ ఠాగూర్ జీవితం, ఆయన సాహిత్య సేవలు, దేశభక్తి గీతాల ప్రాముఖ్యత గురించి వివరించారు. విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి పెంపొందించడంతో పాటు మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. అలాగే వేసవి విజ్ఞాన తరగతుల్లో బోధకురాలిగా సేవలందిస్తున్న లక్ష్మి కుమారుడు పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు జ్యూస్, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.

వేసవి విజ్ఞాన తరగతులకు మొత్తం 22 మంది విద్యార్థినీ, విద్యార్థులు



హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు. బోధన సిబ్బంది విద్యార్థులకు ఇంగ్లీష్ బోధనతో పాటు సాధారణ విజ్ఞానం, కథలు చదివించి చెప్పించుట యోగాసనములు వేయించుట, వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన అంశాలను బోధించారు ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకుడు ఆళ్ల భాస్కర్ రావు, చింతం భారతి, లక్ష్మి, ఆయేషా, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# ఎరువులు కృత్రిమ కొరత సృష్టించరాదు

## ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలి

## రైతుకు తప్పని సరి రశీదు ఇవ్వాలి



**గిద్దలూరు పెన్ పవర్ మే 7**

మండల వ్యవసాయాధికారి కార్యాలయం లో గురువారం నాడు మండలం లోని విత్తనాలు, ఎరువులు , పురుగు మందులు డీలర్స్ కి సమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా మండలం వ్యవసాయాధికారి విజయభాస్కర్ రెడ్డి డీలర్స్ పలు సూచనలు ఇవ్వడం ఇచ్చారు .. రైతులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వవలెను, స్టాక్ రిజిస్టర్లు, ఇన్వాయిస్లు, ఓ- ఫార్మ్లు, ప్రిన్సిపుల్ సర్టిఫికెట్, లైసెన్స్ లు విధిగా ఉంచుకోవాలని, రైతులకు అవసరమైన మేర మాత్రమే ఎరువులు ఇవ్వవలెనని, గోడౌన్లలో ఎరువులు ఉంచుకొని కృత్రిమ కొరత సృష్టించరాదని, ఎమ్మార్పీ ధరల కన్నా మించి అమ్మ రాదని హెచ్చరించారు. ఎక్కడైనా చట్టానికి అతిక్రమించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు .


# మన్యం వీరుడు అల్లూరి కి జిల్లా ఎస్పీ ఘన నివాళులు



**క్రైమ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు మే 07**

స్వాతంత్ర్య సమరయోధుడు, విప్లవ వీరుడు, అగ్గి పిడుగు అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా గురువారం జిల్లా పోలీస్ క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి జిల్లా ఎస్పీ వి.హర్ష వర్ధన్ రాజు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, బ్రిటిష్ పాలకుల గుండెల్లో సింహస్వప్నంగా మారిన విప్లవ వీరుడు అల్లూరి సీతారామ రాజు పోరాట పటిమను కొనియాడారు. బ్రిటిష్ పాలకుల నిరంకుశ విధానాల వల్ల మన్యం ప్రజలు ఎదుర్కొంటున్న దీనస్థితిగతులను గుర్తించి, వారిలో చైతన్యం నింపి విప్లవానికి నాంది పలికిన మహనీయుడు అల్లూరి సీతారామ రాజు అని పేర్కొన్నారు. మన్యం ప్రజల హక్కులు, దేశ స్వాతంత్ర్యం కోసం అహర్నిశలు పోరాడి, కేవలం 27 ఏళ్ల వయసులోనే ప్రాణత్యాగం చేసిన విప్లవ జ్యోతిగా ఆయన నిలిచారన్నారు. ఆయన సాగించిన సాయుధ పోరాటం భారత స్వాతంత్ర్య చరిత్రలో చిరస్థాయిగా నిలిచే ప్రత్యేక అధ్యాయమని కొనియాడారు. సీతారామరాజు సాగించిన సాయుధ పోరాటం తెలుగు జాతి చరిత్రలో గొప్ప ఘట్టంగా చిరస్థాయిగా నిలిచి ఉంటుందని, తెలుగు జాతి తెగువకు నిలువెత్తు నిదర్శనమని, ఆయన త్యాగశీలిని, పోరాటపటిమను స్ఫూర్తిగా తీసుకొని నేటి యువత సమాజాభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సీతారామిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాల్లో ఉన్న ప్రతి రెవిన్యూ సమస్యను పరిష్కరిస్తాం తహసిల్దార్ వాసుదేవరావు




**పామూరు, పెన్ పవర్,మే7**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఒక నెల ఒక గ్రామం నాలుగు సందర్శనలు కార్యక్రమం భాగంగా మండలంలోని మోట్రావులపాడు గ్రామంలో గురువారం తహసీల్దార్ వాసుదేవరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ వాసుదేవరావు మాట్లాడుతూ ఒక నెల- ఒక ఊరు - నాలుగు పర్యటనలు కార్యక్రమాన్ని ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నదని దీని ద్వారా నెలకు ఒక గ్రామంలో ప్రతి గురువారం నాలుగు వారాలు రెవెన్యూ అధికారులు పర్యటిస్తారని దీని ద్వారా జీరో ఖాతా భూములు, ఇతరులు, పొలం గట్ల సమస్యలు తదితర ప్రతి రెవెన్యూ సమస్యకు నెల కాలంలో అధికారులు పరిష్కరిస్తారని ప్రతి ఒక్కరూ ఏ రెవెన్యూ సమస్య ఉన్న అధికారులకు అర్జీల రూపంలో తెలియజేయాలని, గ్రామస్థులు సమర్పించే ప్రతి అర్జీకి రసీదు ఇవ్వడంతో పాటు, అన్ని దరఖాస్తులను ఆన్లైన్‌లో నమోదు చేసి పారదర్శకంగా పరిష్కరిస్తామని తెలిపారు. ఒక నెల వ్యవధిలో తప్పులేని రెవెన్యూ రికార్డులను సిద్ధం చేయడం లక్ష్యంగా పనిచేస్తున్నామని తహసీల్దార్ వాసుదేవరావు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, సర్వేయర్, మండల అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సబ్ కోటా కేటాయించకుంటే ఓబీసీ మహిళలకు ఉద్యమమే శరణ్యం - జాడి శ్వేత



**గిద్దలూరు పెన్ పవర్ మే 7**

చట్టసభలలో మహిళలకు ఉమ్మడిగా కేటాయిస్తున్న 33 శాతం రిజర్వేషన్లలో, ఓబీసీ మహిళలకు సబ్ కోటా కేటాయించకుంటే జాతీయ-రాష్ట్ర స్థాయిలలో సమరశీల పోరాటాలే శరణ్యమంటూ,ఆంధ్ర ప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాడి శ్వేత అన్నారు. అనాదిగా అన్ని రంగాలలో-అన్ని విధాల వెనుకకు నెటబడ్డ ఓబిసి మహిళలకు మహిళా రిజర్వేషన్లలో సబ్ కోటా లేకపోతే ప్రస్తుత మంత్రులు ఎంపీలు ఎమ్మెల్యేల రక్తసంబంధీకులతోనే చట్టసభలు నిండిపోతాయన్నారు. మహిళల్లో సగానికి పైగా ఉన్న ఓబీసీ మహిళలకు సామాజిక న్యాయమందించకుండా నారీ శక్తి బలంగా ఐక్యం కాలేదని,దానితో వికసిత్ భారత్ సాధ్యపడదన్నారు. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు "చట్టసభలలో మహిళా రిజర్వేషన్ల" అంశాన్ని చర్చించేందుకు ప్రత్యేక శాసనసభ సమావేశాలు ఏర్పాటు చేస్తున్నట్లు మీడియా ద్వారా ప్రకటించడం సంతోషదాయకమన్నారు. ఆ సమావేశాలలో బీసీ మహిళలకు సబ్ కోటా నిచ్చేలా కేంద్ర ప్రభుత్వ సహకారంతో పార్లమెంటు చే రాజ్యాంగ సవరణ చేయించి, మహిళా రిజర్వేషన్ చట్టాన్ని 2029 నుండే అమలు చేసేలా చర్యలు గైకొని చరిత్ర పుటలలో చిరస్థాయిగా నిలిచిపోవాలని ఆశిస్తున్నామన్నారు. రాష్ట్ర ఓబీసీల ఓట్లతో సీట్లు గెలిచి, గద్దె నెక్కే పాలక-ప్రతిపక్ష ఎంపీలు ఓ బి సి మహిళలకు సబ్ కోటా ఇవ్వకుండా దగా చేసి,పార్లమెంటులో అడుగుపెట్టనీయకపోవడం ఉమ్మడి కుట్రగా ఓబీసీలు భావిస్తున్నారన్నారు. ఓబీసీలే మా పార్టీలకు వెన్నెముకలంటూ, తమది ఒబీసీల పార్టీ అంటే,కాదు తమదేనంటూ పోటీపడే నేటి రాజకీయ వ్యవస్థలోని అన్ని పార్టీలు ఓబీసీలకు సామాజిక అన్యాయం చేస్తూనే ఉన్నారన్నారు. అందుకే ఓబిసి మహిళలు తమ వాణిని బలంగా వినిపించేందుకు రాష్ట్రవ్యాప్త సమరశీల పోరాటాలకు శ్రీకారం చుట్టేందుకు నడుం బిగించాలని జాడి శ్వేత పిలుపునిచ్చారు.

# మాజీ సర్పంచ్ నన్నసాని యయాద్రి గుండెపోటుతో మృతి

## యయాద్రి మృతి పార్టీకి తీరని లోటు టిడిపి నాయకులు



**సి ఎస్ పురం, పెన్ పవర్ మే 7**

మండలంలోని కోవిలంపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ నన్నసాని యయాద్రి( 70 సంవత్సరాలు) గుండెపోటుతో గురువారం ఆకస్మికంగా మృతిచెందడం గ్రామంలోనే కాకుండా మండల రాజకీయ వర్గాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. ఆయన మృతి వార్త తెలిసిన వెంటనే టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు దిగ్భ్రాంతికి గురయ్యారు. కోవిలంపాడు గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు షేక్ బడే నాయబ్ రసూల్, గ్రామ టిడిపి అధ్యక్షులు అమడసాని బాలకేశవరెడ్డి, ఆర్ కె వలి, జనసేన పార్టీ సీనియర్ నాయకులు గూడంశెట్టి రవికుమార్, మండల టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కోవిలంపాడు టిడిపి, జనసేన నాయకులు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు అభిమానులు కుటుంబ సభ్యులను సంప్రదించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నన్నసాని యయాద్రి తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం జరిగిన 1983 సంవత్సరం నుంచే పార్టీ జెండాను భుజాన వేసుకుని గ్రామంలో పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు.గ్రామస్థాయి మరియు మండల స్థాయిలో పార్టీని బలోపేతం చేయడంలో ఆయన పాత్ర మరువలేనిదని, కార్యకర్తలను కలుపుకొని ముందుకు తీసుకెళ్లిన అరుదైన నాయకుడని పేర్కొన్నారు. రాజకీయాల్లో ఎన్నో ఒడిదుడుకులు ఎదురైనా పార్టీ సిద్ధాంతాలను వదలకుండా చివరి వరకు నిబద్ధతతో కొనసాగారని గుర్తు చేసుకున్నారు. రాజకీయాలకు అతీతంగా గ్రామంలో ఎవరికి ఏ సమస్య వచ్చినా ముందుండి స్పందిస్తూ సహాయం చేసేవారని ప్రజల గుండెల్లో చిర స్థాయిగా నిలిచారని కొనియాడారు సర్పంచ్ గా పనిచేసిన కాలంలో గ్రామాభివృద్ధి కి కృషి చేయడం తో పాటు ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా మంచి పేరు తెచ్చుకున్నారని అన్నారు గ్రామ పార్టీ అధ్యక్షులు గా మండల స్థాయి బాధ్యతలో కొనసాగుతూ టిడిపి అభివృద్ధి కి తన వంతు సేవలందించారని అన్నారు టిడిపి వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు పిలుపు తో 1982 లో తెలుగుదేశం పార్టీలో చేరి రాజకీయాలోకి వచ్చిన యయాద్రి జీవితాంతం పార్టీ కోసం శ్రమించాడని , కార్యకర్తల పట్ల అపారమైన అభిమానంతో వ్యవహరించే వారని తెలిపారు తమకు యయాద్రి తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ ఆయన మరణం వ్యక్తిగతంగా తీవ్ర ఆవేదనకు గురిచేసిందన్నారు యయాద్రి మృతి వార్త తెలుసుకొని పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతిని తెలియజేస్తూ వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

# ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాత యుటిఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు కామ్రేడ్ దాచూరి రామిరెడ్డి వర్ధంతి

**సి ఎస్ పురం, పెన్ పవర్ మే 7**

యూటీఎఫ్ కనిగిరి డివిజన్ కార్యాలయంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి టి రమణారెడ్డి అధ్యక్షతను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు షేక్ కాజా రహమతుల్లా ఉపాధ్యాయ సమస్యలపై మరియు విద్యారంగ పరిరక్షణకు కృషిచేసిన మహానుభావుడు దాచూరి రామిరెడ్డి అని ఆయన అన్నారు. ఉపాధ్యాయ వృత్తిని వన్నెతెచ్చిన మహా మేధావి రామిరెడ్డి అని యుటిఎఫ్ కుటుంబ సంక్షేమ డైరెక్టర్ బి రుసేంద్ర కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎడిట్ కమిటీ కన్వీనర్ షేక్ జిలాని, సాంస్కృతి కమిటీ కన్వీనర్ జెడ్ రమణయ్య, సీనియర్ నాయకులు వి మాలకొండారెడ్డి, ఖాజా హుస్సేన్, రమేష్ బాబు, కనిగిరి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం కోటిరెడ్డి, పి నరసింహం, కోశాధికారి కే వి బాలకృష్ణ రావు, షేక్ ఖాసిం షరీఫ్, షేక్ ఖాజా నాయిబ్ రసూల్, ఆర్ కాశయ్య, మురళీధర్ రావు, డి వెంకటేశ్వర్లు, ఎస్ వెంకటేశ్వర్ రెడ్డి, పూజల తిరుపయ్య, కె.వి.రామారావు, సుబ్బారెడ్డి



తదితరులు పాల్గొన్నారు.

# దేవుని రాజ్యం సమీపిస్తున్నది

## మారు మనసుతో జీవించాలి -పాస్టర్ వై ఆశీర్వాదం





**పెద్ద దోర్నాల పెన్ పవర్ మే 7**

ప్రజలు ఆధ్యాత్మిక మార్గములో నడుస్తూ దేవుని చిత్తానుసారం జీవించాలని పాస్టర్ వై ఆశీర్వాదం పిలుపునిచ్చారు. 'దేవుని రాజ్యం సమీపిస్తున్నది, మారు మనసు పొందుడి' అనే వాక్యాన్ని ఆ ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో ఆచరించాలని ఆయన సూచించారు పెద్ద దోర్నాల మండల క్రిస్టియన్ పాస్టర్స్ అండ్ ఇవాంజెలిస్ట్ యూనియన్ సదస్సు గురువారం సున్నిపెంట ఏసుక్రీస్తు రాకడ ధ్వని ప్రార్థన మందిరంలో పాస్టర్ బొప్పూరి. ప్రభుదాస్ అధ్యక్షతన జరిగింది. ఈ ఈ సదస్సులో ముఖ్య అతిథులుగా హాజరైన పాస్టర్ బరిగల దేవయ్య, ఇవాంజెలిస్ట్ యోహాను మాట్లాడుతూ సమాజంలో కోల్పోతున్న భక్తి విశ్వాసాలు సువార్తికుల పైన ఆధారపడి ఉందని, సత్య సువార్త సరిగా బోధించు ఉపదేశకులుగా ఉండాలని సూచించారు. దేవుని వాక్యము ద్వారా మనసులకు ప్రేమ, క్షమ, దయ, సేవాభావాలు పెంపొందినప్పుడే సమాజంలో నిజమైన శాంతి కలుగుతుందని తెలిపారు. పాస్టర్ ప్రభుదాసు మాట్లాడుతూ దేవుని వాక్యము వినడమే కాకుండా ఆచరణలో పెట్టాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రజల క్షేమము కొరకు పాస్టర్లు భక్తి శ్రద్ధలతో ప్రార్థించారు. ఈ సదస్సులో పాస్టర్ల యూనియన్ నాయకులు, పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యంను పరిశీలించిన ఎంపీడీవో రత్నజ్యోతి



**కందుకూరు పెన్ పవర్, మే 7**

మండలంలోని మాచవరం గ్రామంలో ప్రత్యేక అధికారి రత్నజ్యోతి పారిశుద్ధ్యం పరిశీలించారు. గ్రామంలో ప్రతిరోజు ఇంటింటికి గ్రీన్ అంబాసిడర్ తడి చెత్త పొడి చెత్త సేకరణ చేయాలని సేకరించిన తడి చెత్తను పొడి చెత్తను చెత్త నుండి సంపద కేంద్రమునకు తరలించి వర్మి కంపోస్ట్ తయారు చేయాలని కోరారు. వీధులను పరిశుభ్రంగా ఉంచాలని గ్రామంలో ఎరువు దిబ్బలు లేకుండా దోమలు కీటకాలు లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలని సూచించారు. గ్రామంలో ప్రజల ఆరోగ్య పట్ల పారిశుధ్య పనులు సైడ్ కాలువలను పరిశుభ్రంగా ఉంచాలని ప్లాస్టిక్ వస్తువులను విడిగా స్వచ్ఛ రథంనకు ఇచ్చి అవసరమైన వస్తువులు తీసుకోవాలని ప్రజలకు స్వచ్ఛరథం పట్ల అవగాహన కల్పించాలని కోరారు. ఇంకుడు గుంట్ల నిర్మాణం అవసరమైన వారికి తక్షణమే ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ జై ఎస్కే నాయబ్ రసూల్, స్వచ్ఛభారత్ మండల రిసోర్స్ కోఆర్డినేటర్ మెడబలిమి రమణయ్య, పంచాయితీ డెవలప్మెంట్ ఆఫీసర్ ఎం సుధాకర్ రావు గ్రామ ప్రజలు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# అధికారులు సమర్థవంతంగా పనిచేయాలి...

## ఎంపీపీ కందుల వెంకటయ్య





**పుల్లల చెరువు పెన్ పవర్ మే 7**

అధికారులు సమర్థవంతంగా పనిచేసి మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని ఎంపీపీ కందుల వెంకటయ్య సూచించారు. గురువారం పుల్లలచెరువు ఎంపీడీవో కార్యాలయంలో ఆయన అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సభ్యులు సమావేశం దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని ఆయన కోరారు. ఎంపీడీవో మరియదాసు మాట్లాడుతూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు. శాఖల వారీగా పనితీరు నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. విద్యుత్ శాఖ ఏఈ కిషోర్‌బాబు మాట్లాడుతూ మండలంలో లోవోల్టేజ్ సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తున్నామని తెలిపారు. పాత విద్యుత్ వైర్ల మార్పిడి దాదాపు పూర్తయిందని, మిగిలిన గ్రామాల్లో రెండో దశలో పనులు చేపట్టామని చెప్పారు. లోవోల్టేజ్ నివారణకు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. ఎస్సీ, ఎస్టీలకు రూ. 50కే విద్యుత్ మీటర్లు అందిస్తున్నామని, అర్హులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. అంగన్‌వాడీ సూపర్వైజర్ సుజాత మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలకు ఆస్పత్రిలో నమోదు చేసుకుని ఐడీ పొందిన వారికి పౌష్టికాహారం అందిస్తున్నామని తెలిపారు. బాల సంజీవని ద్వారా ప్రత్యేక పోషకాహార కిట్లు పంపిణీ చేస్తున్నామన్నారు. నిర్మాణంలో నిలిచిపోయిన అంగన్‌వాడీ కేంద్రాలను ప్రజాప్రతినిధులు చొరవ తీసుకుని పూర్తి చేయించాలని కోరారు. కేంద్రాల్లో మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. వెలుగు ఏపీఎం వెంకటయ్య మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఇకపై పేపర్ల అవసరం లేకుండా యాప్ ద్వారానే రుణాలు మంజూరు చేసే విధానం అమల్లోకి వచ్చిందన్నారు. సీసీలు ఆమోదం తెలిపిన వెంటనే బ్యాంకుల ద్వారా రుణాలు పొందవచ్చని వివరించారు. విద్యాశాఖ అధికారి ఎం. వెంకటభాస్కర్ మాట్లాడుతూ '100 యాక్షన్ ప్లాన్' ద్వారా ఈసారి పదో తరగతి ఫలితాల్లో మండలం 82 శాతం ఉత్తీర్ణత సాధించిందన్నారు. 585 మార్కులు సాధించిన విద్యార్థిని కలెక్టర్ చేతుల మీదుగా సన్మానించి రూ. 2 వేల నగదు బహుమతి అందజేశారని చెప్పారు. మండల కేంద్రంలో త్వరలో బీసీ బాలికల వసతి సముదాయం ప్రారంభిస్తామని, 100 సీట్లు మాత్రమే ఉండటంతో త్వరగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పరీక్షల్లో ఫెయిల్ అయిన 41 మంది విద్యార్థులకు మురికిమళ్ల వసతి గృహంలో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. రెవెన్యూ అధికారులు ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తున్నారని మండిపడ్డారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ఎంపీటీసీ సభ్యులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# 9న సాహిత్య సదస్సు

## పొన్నూరు వేంకట శ్రీనివాస్

**కల్చరల్ రిపోర్టర్, పెన్ పవర్ ఒంగోలు మే 07**

ఆంధ్ర సారస్వత పరిషత్తు, ఆంధ్ర ప్రదేశ్, ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 4వ ప్రపంచ తెలుగు మహా సభలు - బాలలు -డిసెంబర్ 2026 సందర్భంగా ప్రకాశం జిల్లా లో జన్మించిన తెలుగు వెలుగులను స్మరించుకునేందుకు వేదికగా ప్రకాశం జిల్లా తెలుగు వెలుగులు సాహిత్య సదస్సు ను 10 మే 2026, నెక్స్ట్ జన్ ఇంటర్నేషనల్ స్కూల్, ఒంగోలు ప్రాంగణం లో ఉదయం 9గంటలకు ప్రారంభించనట్లు పరిషత్తు అధ్యక్షులు డా. గజల్ శ్రీనివాస్, సమన్వయ కర్తలు డా. కే. మురళీ ధర్ రెడ్డి, కోగంటి శ్రీనివాస్, సంచాలకులు పొన్నూరు వేంకట శ్రీనివాస్ తెలిపారు. ఈ సదస్సులో ప్రఖ్యాత కవులు, సాహితీ మూర్తులు పాల్గొని, ప్రకాశం జిల్లా తెలుగు వెలుగులపై ప్రసంగిస్తారని డా. గజల్ శ్రీనివాస్ తెలిపారు. ఈ సదస్సులో 26 మంది సాహిత్య ప్రముఖులు వక్తలు గా పాల్గొని ప్రసంగిస్తారని పొన్నూరు తెలిపారు. కనుక జిల్లాలోని కవులు రచయితలు భాషాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విశిష్ట సాహిత్య సదస్సుని విజయవంతం చేయవలసిందిగా గజల్ శ్రీనివాస్ కోరారు.

# చెల్లని చెక్కు ఇచ్చిన వ్యక్తికి ఏడాది జైలు శిక్ష



**గిద్దలూరు పెన్ పవర్ మే 7**

గిద్దలూరు కోర్టు గురువారం చెల్లని చెక్కు ఇచ్చిన వ్యక్తికి ఏడాది జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పు యిచ్చారు. గిద్దలూరు కు చెందిన షేక్ అస్మతుని షా వద్దా రాచర్ల మండలానికి చెందిన షేక్ చాంద్ బాషా అప్పుగా నగదు తీసుకొని చెల్లించే క్రమంలో చెల్లని చెక్కు ఇచ్చాడు. బాధితురాలు పలుమార్లు చెక్కు ఇచ్చిన వ్యక్తిని సంప్రదించింది. స్పందన లేకపోవడంతో బాధితురాలు కోర్టును ఆశ్రయించింది. చెల్లని చెక్కు విషయంలో విచారణ జరిపిన న్యాయమూర్తి భరత్ చంద్ర నేరం రుజువు కావడంతో నిందితుడు చాంద్ భాషా కు ఏడాది జైలు శిక్ష విధించడంతో పాటు రూ. 4 లక్షలు నగదు బాధితురాలికి చెల్లించాలని న్యాయమూర్తి భరత్ చంద్ర.. నిందితుడిని ఆదేశించారు.

# శక్తి యాప్‌తో మహిళలకు భద్రత ఎస్సై విశ్వనాథరెడ్డి





**మార్కాపురం, పెన్ పవర్, మే 7**

నేరాలపై విద్యార్థినులు ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, తమ భద్రత తమ చేతుల్లోనే ఉందని, అత్యవసర పరిస్థితుల్లో శక్తి యాప్ ద్వారా ఒక్క క్లిక్‌తోనే పోలీసుల సహాయం పొందవచ్చని, అలాగే తమ లొకేషన్‌ను వెంటనే పోలీసులతో పంచుకోవచ్చని మార్కాపురం పట్టణ ఎస్సై విశ్వనాథరెడ్డి విద్యార్థులకు వివరించారు. గురువారం స్థానిక ఇందిరా ఇంజనీరింగ్ కళాశాలలో శక్తి యాప్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ ఎక్కడైన మహిళలు ఒంటరిగా ఉండి ఇతరులతో ఇబ్బందులు పడే పరిస్థితులు తలెత్తినప్పుడు శక్తి టీమ్‌కు సమాచారం అందించాలన్నారు. ఎవరైనా మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినా, అఘాయిత్యాలకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మహిళల భద్రతకై ప్రభుత్వం చేపడుతున్న చర్యలను, శక్తి యాప్ గురించి, బాల్య వివాహాలు, రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాల నివారణపై అవగాహన కల్పించారు. మహిళలు గృహహింసకు గురైనప్పుడు చేయవలసిన చర్యలను ఆయన వివరించారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ శంకర్ బాబు మాట్లాడుతూప్రతి మహిళ తమ ఫోన్ లో శక్తి యాప్‌ను డౌనలోడ్ చేసుకుంటే ఆపదల సమయంలో పోలీసుల సాయం పొందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, శక్తి టిమ్ సభ్యులు విద్యార్థులు పాల్గొన్నారు.

# గిద్దలూరులో జెడ్పీ బాలికల పాఠశాల విజయోత్సవ ర్యాలీ!

**గిద్దలూరు పెన్ పవర్ మే 7**

కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాల ఫలితాలు ఈ ఏడాది అద్భుతంగా వచ్చాయి .ఈనేపథ్యంలో గిద్దలూరు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు పదో తరగతి ఫలితాలలో కార్పొరేట్ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు రాచర్ల గేట్ సెంటర్ వరకు ఉత్సాహభరితంగా విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. సబ్ కలెక్టర్ పులి శ్రీనివాసులు చేతుల మీదుగా ప్రారంభించి విద్యార్థినులను అభినందించారు. పాఠశాలలో 186 మంది పరీక్షలకు హాజరుకాగా 168 మంది విద్యార్థినులు అత్యుత్తమ ఫలితాలతో ఉత్తీర్ణులయ్యారు. మండల టాపర్‌గా సి. ఉమాదేవి నిలిచింది. విద్యార్థిని సి. ఉమాదేవి 600 మార్కులకు గాను 582 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. ప్రభుత్వ పాఠశాలల ప్రతిష్ట పెంచిన విద్యార్థినులు ప్రతిభతో ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో మరింత నమ్మకం పెరిగిందని ప్రాధానోపాధ్యాయులు పొలా నాగభూషన్ రెడ్డితెలిపారు. ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని బోధించడం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని విద్యార్థినులు తెలిపారు. పరీక్షలకు ముందు ప్రత్యేక తరగతులు నిర్వహించి విద్యార్థులను మెరుగైన ఫలితాల వైపు నడిపించారని పేర్కొన్నారు. ఏ సబ్జెక్టులో సందేహం వచ్చినా వెంటనే ఉపాధ్యాయులు వివరణ ఇచ్చి విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంచారని పేర్కొన్నారు. ప్రతిరోజూ నిర్వహించిన పునశ్చరణ పరీక్షలు విద్యార్థులకు మంచి ప్రాక్టీస్‌ను అందించారన్నారు. తల్లిదండ్రుల ప్రోత్సాహం సహకారం, ప్రోత్సాహం తమ విజయానికి బలమైందని విద్యార్థినులు పేర్కొన్నారు. పాఠశాలలో పాటిస్తున్న క్రమశిక్షణ విద్యార్థుల విజయానికి ప్రధాన కారణమని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన మధ్యాహ్న భోజనం విద్యార్థుల ఆరోగ్యానికి, చదువుపై ఏకాగ్రతకు తోడ్పడిందన్నారు. ఉచిత సర్వేపల్లి రాధాకృష్ణన్



కిట్లు విద్యార్థులకు ఉచితంగా అందించిన సర్వేపల్లి రాధాకృష్ణన్ కిట్లు చదువుకు ఎంతో ఉపయోగపడ్డాయన్నారు. ఉచిత విద్యతో పేద విద్యార్థులకు అవకాశాలు ప్రభుత్వ పాఠశాలలో ఉచిత విద్య అందుబాటులో ఉండటంతో పేద విద్యార్థులు కూడా ఉన్నత ఫలితాలు సాధిస్తున్నారని పేర్కొన్నారు. ఆహ్లాదకరమైన తరగతి గదులు పరిశుభ్రమైన, ఆహ్లాదకరమైన తరగతి గదులు చదువుకు అనుకూల వాతావరణాన్ని కల్పిస్తున్నారని విద్యార్థినులు తెలిపారు. అన్ని వసతులతో ప్రభుత్వ పాఠశాలలు ప్రభుత్వ పాఠశాలలో అవసరమైన అన్ని విద్యా సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. మంచి విద్య అందించే ఉపాధ్యాయ బృందం వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని విద్యార్థినులు ఆశాభావం వ్యక్తం చేశారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా జెడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలు కూడా కార్పొరేట్ విద్యాసంస్థలకు ఏమాత్రం తీసిపోవని ఈ ఫలితాలు నిరూపించాయని స్థానికులు అభిప్రాయపడ్డారు. బాలికల విద్యలో గిద్దలూరు జెడ్పీహెచ్ఎస్ ఆదర్శం బాలికల విద్యాభివృద్ధికి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఆదర్శంగా నిలుస్తోందని పలువురు ప్రశంసించారు.

# రాగ సింధూర వివాహం వేడుకలో పాల్గొన్న దద్దాల, గంగసాని




**పామూరు, పెన్ పవర్,మే**

కంబాలదిన్నె గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకుడు పిచ్చాల తిరుపతి రెడ్డి మనవరాలు రాగ సింధూర వివాహం వేడుక మండలం లోని కంబాలదిన్నె గ్రామంలో గురువారం జరిగింది. ఈ వివాహ వేడుకకు కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్, పామూరు మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి వైసిపి నాయకులతో కలిసి పాల్గొని నూతన వధువును ఆశీర్వదించి, వివాహ శుభాకాంక్షలు తెలిపారు. వారితోపాటు చప్పిడి సుబ్బయ్య, కల్లూరి రామిరెడ్డి, గట్ల విజయభాస్కర్ రెడ్డి, అంబటి కొండారెడ్డి, ఓకే రెడ్డి,కొల్ల రమణయ్య చౌదరి, పోలుబోయిన నరసింహులు, నీలం వెంకటేశ్వర్లు, ఇరిగల వెంకటేశ్వర్లు, పెండెం చెన్నకృష్ణ, చింతకుంట్ల రోసిరెడ్డి, ఇరగల తిరుపతిరెడ్డి, పిచ్చాల బ్రహ్మారెడ్డి, అంబటి మాలకొండయ్య రెడ్డి, ఇరగల సతీష్ రెడ్డి, అంబటి మాల్యాద్రి, చింతగుంట్ల దశరథ, గోళ్ళ తిరుపతయ్య చౌదరి, పిచ్చల చైతన్య రెడ్డి, ఎదురూరి రామచంద్ర రెడ్డి, యర్రగుంట్ల నరసింహ, తొలిసూరి బసవయ్య, యర్ర గొర్ల మల్లికార్జున తదితరులు ఉన్నారు.

# లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థాన పునర్నిర్మాణానికి శంకుస్థాపన

## ఈఓ గిరిరాజు నరసింహబాబు



**సి ఎస్ పురం, పెన్ పవర్ మే 7**

చిన్న గొల్లపల్లి గ్రామంలో వెలసి ఉన్న శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి మరియు ఆంజనేయస్వామి దేవస్థానంలో దేవస్థానాల పునర్నిర్మాణ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 10వ తేదీన శంకుస్థాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి గిరిరాజు నరసింహబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యక్రమానికి కనిగిరి శాసనసభ్యులు, ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని అన్నారు గురువారం దేవస్థానంలో బాలాలయం ఏర్పాటు కార్యక్రమాన్ని నిర్వహించామని, దేవస్థానం పునర్నిర్మాణ పనులను శాస్త్రోక్తంగా, వేద పండితుల సూచనల మేరకు చేపడుతున్నామని తెలిపారు. 8వ తేదీ ఉదయం 8 గంటలకు పాత దేవాలయ నిర్మాణ భాగాలను తొలగించే కార్యక్రమం అలాగే 9వ తేదీ ఉదయం 9 గంటలకు దేవాదాయ శాఖ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో నూతన దేవాలయ నిర్మాణానికి మార్కింగ్ ఇవ్వనున్నట్లు తెలిపారు వేద పండితులు నిర్ణయించిన శుభ ముహూర్తము లో 10 వ తేదీన శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# విద్యా సంస్థలు బస్సుల ఫిట్ నెస్ పాటించాలి

## - ఉప రవాణా కమిషనర్ సుశీల





**క్రైమ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు మే 07**

ప్రకాశం జిల్లాలోని 744 ప్రైవేట్ స్కూలు/కాలేజీ యాజమాన్యాలు ఏ.ఐ.యస్.63 నిబంధనల ప్రకారం బస్సులు ఫిట్ నెస్ ఉండేలా తక్షణ చర్యలు తీసుకోవాలని ఉప రవాణా కమీషనర్ ఆర్ .సుశీల పేర్కొన్నారు. గురువారం జరిగిన కార్యక్రమంలో భాగంగా స్కూల్ బస్సు యాజమాన్యాలకు రవాణా శాఖ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అన్నారు. వాహనాలకు ఫిట్నెస్ సర్టిఫికేట్ , ఇతర అవసరమైన పత్రాలను సమీకరించుకోవాలని సంబంధిత రికార్డులను పూర్తి స్థాయిలో సరిచేసి నిర్వహించాలని సూచించారు. ఏ.ఐ.యస్.63 నిబంధనల ప్రకారం స్కూల్ బస్సులన్నీ యఫ్.డి.యస్. యస్ యఫ్.ఏ.యస్., యఫ్.పి.యస్, యఫ్.ఏ.బి, అత్యవసర ద్వారము, అత్యవసర కిటికీలు అన్ని కిటికీలకు హారిజంటల్ రైలింగ్స్, వి.ఎల్.టి.డి.స్పీడ్ లిమిట్ జిపిఎస్ సిస్టం, ప్యానిక్ బటన్స్ తదితర భద్రత పరికరాలను అమర్చుకోవాలని తెలిపారు. హెవీ లైసెన్స్ కలిగి అయిదు సంవత్సరముల అనుభవములు కలిగి 60 సంవత్సరముల లోపల వున్న వ్యక్తులను డ్రైవర్ లు గా నియమించుకోవాలని, ఫిట్నెస్ సర్టిఫికెట్ ఏటిఎస్ వద్ద నుండి పొందిన తర్వాత ప్రతి బస్సును ఉప రవాణా కమిషనర్ వారి కార్యాలయం, ఒంగోలు, దర్శి, కందుకూరు నందు వాహన తనిఖీ అధికారుల ఎదుట హాజరు పరచాలని అన్నారు. స్కూల్ కాలేజీ బస్సులు ఏ.ఐయస్. 63 నిబంధనలు అన్ని కూడా అమర్చి ఉన్నాయా లేదా అని పరిశీలించేందుకు తప్పని సరిగా రవాణా శాఖ అధికారుల ముందు హాజరు పరచాలన్నారు. ఏప్రిల్ ఇప్పటివరకు గత నెల 28 నుండి జూన్ 06 వరకు 22 స్కూల్, కాలేజి యాజమాన్యాలకు చెందిన 148 స్కూల్.. కాలేజి బస్సులను ఏ.ఐ.యస్ 63 నార్మ్స్ ప్రకారం తనిఖీలు చేయడం జరగిందని తెలిపారు. 148 వెహికల్స్ ఏ.ఐ.యస్-63 నార్మ్స్, అన్ని తనిఖీ చేయగా అందులో 100 బస్సులకు ఏ.ఐ.యస్- 63 నిబంధనల ప్రకారం ఉన్నాయని 48 బస్సులను తిరిగి ఏ.ఐ.యస్-63 నిభందనలు ప్రకారం సరి చేసుకోవలసిందిగా కోరుతూ వెనక్కి తిప్పి పంపడం జరిగిందని తెలిపారు. ప్రతి రోజు స్కూల్, కాలేజి బస్సుల యాజమాన్యం వారి బస్సులకు ఫిట్నెస్ కొరకు ఎ.టి.ఎస్ సెంటర్ నందు ఫిట్ నెస్ చేయించుకొని ఉప రవాణా కమీషనర్ వారి కార్యాలయము నందు మరల ఆ కాలేజి బస్సులను వాహన తనిఖీ అధికారుల ఎదుట హాజరు పరచవలసినదిగా కోరారు. నిబంధనలకు అనుగుణంగా లేని యెడల వాహనములు సీజ్ చేయడం జరుగుతుందని, ప్రతి స్కూల్ కాలేజీ బస్సుల యాజమాన్యం తప్పనిసరిగా నిబంధనలు పాటించి స్కూల్/ కాలేజీ ప్రారంభించేలోగా నవీకరణ చేసుకోవలసిందిగా ఉప రవాణా కమీషనర్ సుశీల కోరారు.


# డాక్టరేట్ అందుకున్న వెంకటేశ్వరరావుకు అభినందనలు

**కందుకూరు పెన్ పవర్, మే 7**



తిక్కవరపు రామిరెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల రాజనీతి శాస్త్ర అధ్యాపకులైన ఓరుగంటి వెంకటేశ్వరరావు కి రాజ నీతి శాస్త్రంలో డాక్టరేట్ లభించటం గర్వకారణము అని తోటి అధ్యాపకులు అన్నారు. వీరికి కళాశాల తరపున ప్రత్యేకమైన అభినందనలు తెలియజేస్తూ ప్రిన్సిపల్ దాసరి శిరీష, అధ్యాపకులు కాశీరత్నం , బాబు రావు, రాజశేఖర్, సుబ్బా రావు, నరసింహ రావు , హజరత్ , మాధవరావు , మాధవి లక్ష్మీ, సీతారా వమ్మ, శివకుమారి, అక్రమ్,ఆసిఫ్, రాజు తదితరులు అభినందనలు తెలిపారు.

# నూతన వధువును ఆశీర్వదించిన మహీధర్ రెడ్డి


**కందుకూరు పెన్ పవర్ మే 7**

మండలంలోని పాలూరు గ్రామానికి చెందిన గోసల వెంకారెడ్డి, కవితా రెడ్డిల కుమార్తె అమూల్య ను మాజీ మంత్రి మానుగుంట మహీధర్ రెడ్డి అక్షింతలు వేసి ఆశీర్వదించారు. అమూల్య సురేష్ రెడ్డి శుక్రవారం వరుని ఇంటి వద్ద జరగనుంది. అయితే వెంకారెడ్డి ఆహ్వానం మేరకు మహీధర్ రెడ్డి గురువారం వెంకారెడ్డి స్వగృహానికి వెళ్లి అమూల్యను ఆశీర్వదించారు. తన ఆహ్వానం మన్నించి తమ ఇంటికి విచ్చేసి తన కుమార్తెను ఆశీర్వదించిన మహీధర్ రెడ్డికి వెంకారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. మహీధర్ రెడ్డి వెంట సూరం వేణుగోపాల్ రెడ్డి, ఇంటూరి హరిబాబు, పబ్బిశెట్టి శివ, తొట్టెంపూడి శ్రీనివాసరావు, ఇంటూరి మాధవరావు, కుమ్మర బ్రహ్మయ్య, చింతలపూడి మోహన్ రావు, ఉన్నం వెంకటేశ్వర్లు, లింగారెడ్డి శ్రీనివాసులరెడ్డి, కూనం రామకృష్ణారెడ్డి,వసంతరావు, ఆవుల మాధవరావు, గొర్రెపాటి వెంకటేశ్వర్లు, షేక్ మహబూబ్ బాషా, కంచర్ల బాలాజీ, స్వర్ణ పున్నయ్య, మాదాల నరసింగరావు, పొడపాటి వెంకటేశ్వర్లు, కుందురు శ్రీనివాసుల రెడ్డి, అనుమోలు వెంకటేశ్వర్లు, చుంచు వెంకటరావు, పరిటాల వీరాస్వామి, వరికూటి కృష్ణారెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, పిడికిటి శంకర్, తిరుపతి రెడ్డి తదితరులున్నారు.


## జనాభా గణనకు ప్రజలు సహకరించాలి

రంపచోడవరం తహసీల్దార్ సిహెచ్. బాలాజీ పిలుపు



**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, మే 7:**రంపచోడవరం మండలంలోని ప్రతి పౌరుడు తమ కుటుంబాలకు సంబంధించిన పూర్తి వివరాలను ఇంటింటికి వచ్చే ఎన్యూమరేటర్లకు అందించాలని రంపచోడవరం తహసీల్దార్ సిహెచ్. బాలాజీ కోరారు.స్థానిక తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో 2027 జనాభా గణనపై ప్రజలకు అవగాహన కల్పించే ప్రచార వాహనాన్ని ప్రారంభించారు. పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ ఆధ్వర్యంలో ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన తెలిపారు.భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జనాభా గణనలో భాగంగా తొలి విడత ఇంటింటి సెన్సెస్ జాబితా ప్రక్రియ మే 1 నుంచి మే 30 వరకు కొనసాగుతుందని చెప్పారు. ఈ సర్వేలో ఇంటి స్థితిగతులు, కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేయనున్నట్లు తెలిపారు.ప్రజలు అందించే సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంచబడుతుందని, ప్రభుత్వ సంక్షేమ పథకాల రూపకల్పనకు ఈ గణన ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ వివరాల వల్ల ప్రస్తుతం పొందుతున్న ప్రభుత్వ పథకాలపై ఎలాంటి ప్రభావం ఉండదని స్పష్టం చేశారు.మొట్టమొదటిసారిగా డిజిటల్ విధానంలో సెన్సెస్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. "మీ వివరాలు -- దేశ ప్రగతికి మెట్లు" అని పేర్కొంటూ ప్రజలంతా ప్రభుత్వ అధికారులకు సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్లు పాయాజ్ భాషా (జిలాని), సరిత, వీఆర్వోలు ఏ. చిన్నరాజు, అప్పారావు, మాధురి తదితరులు పాల్గొన్నారు.

## ద్వారకాతిరుమలలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు




**జీలుగుమిల్లి, పెన్ పవర్, మే 7;** ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయమునందు 9వ తేదీ శనివారం ఉదయం 9 గంటలకు స్వామి వారి దేవస్థానం నందు పలు అభివృద్ధి పనులను రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి చే ప్రారంభోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆలయ ట్రస్టు ప్రత్యేక ఆహ్వానితులు, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి, మాజీ జెడ్పిటిసి గడ్డ మణుగు రవికుమార్ గురువారం జీలుగుమిల్లిలో ఒక ప్రకటనలో తెలిపారు. అని పెట్టి మండపం ఫేజు 2 విలువ 12 కోట్లు, భక్తులు వేసి యుండు క్యూ కాంప్లెక్స్ విలువ 12-50 కోట్లు, శివాలయం ఐదు అంతస్తుల రాజగోపురం విలువ 4- 50 కోట్లు మంత్రి ప్రారంభం చేయనున్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి సవాధ్యక్షులుగా గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు, ముఖ్య అతిథులుగా మంత్రులు నాదెండ్ల మనోహర్, కొలుసు పార్థసారథి, రాజమండ్రి పార్లమెంటు సభ్యులు దగ్గుబాటి పురందేశ్వరి, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జడ్పీ చైర్మన్ గంట పద్మశ్రీ ,గౌరవ అతిథులుగా ఎక్స్ అఫీషియ కార్యదర్శి ఎండోమెంట్ ఎం హరి జవహర్లాల్, దేవాదాయ ధర్మాదాయ కమిషనర్ కె రామచంద్ర మోహన్, ఏలూరు జిల్లా కలెక్టర్ కె వెట్రి సెల్వి, ప్రత్యేక ఆహ్వానితులుగా ఏలూరు ఎంపీ పుట్ట మహేష్ కుమార్, పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, ధర్మకర్త మండలి అధ్యక్షులు ఎస్ సుధాకర్ రావు, అనువంశిక ధర్మకర్త ఎస్ ,నీ వృత్ రావు, కమిటీ సభ్యులు, ప్రత్యేక ఆహ్వానితులు, ఆలయ అధికారులు, సిబ్బంది తోపాటు, కూటమి నాయకులు పాల్గొంటారని తెలిపారు.

## రైతుల సమస్యలను పరిష్కరించండి..-ఆర్డిఓ ప్రభాకర్

**పుల్లల చెరువు పెన్ పవర్ మే 7**

రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ఆర్డిఓ పి ప్రభాకర్ రావు అన్నారు. మండలంలోని చౌటపాచర్ల గ్రామంలో గురువారం నాడు ఒక నెల – ఒక గ్రామం కార్యక్రమంలో భాగంగా రెవిన్యూ సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్డీవో ప్రభాకర్ రావు మాట్లాడుతూ ప్రజలు తమ తమ రెవిన్యూ సమస్యలను అర్జీలు రూపేనా ఇచ్చి పరిష్కరించుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా భూమి ఆన్లైన్ కొరకు 5, రహదారి కొరకు 1, గుడి స్థలం కొలతల కొరకు 1, మొత్తం 7 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఎన్ మల్లికార్జున నాయుడు, రెవిన్యూ సిబ్బంది, మండల టిడిపి అధ్యక్షులు పోట్ల గోవిందు, నాయకులు గుండపనేని వెంకటేశ్వర్లు, వేముల అనిల్, మాగం గోవిందు, మాగం నారాయణ, పారా వెంకటేశ్వర్లు, వంకాయల పాటి నాసరయ్య, గూడూరి ఏసు కృప, రైతులు పాల్గొన్నారు.

## గ్రామం ఆదర్శంగా ఉండాలి

జిల్లా పంచాయతీ అధికారి ఎం వెంకటేశ్వరరావు




**పెన్ పవర్ ,కంభం మే 7**

ప్రతి గ్రామం ఆదర్శంగా ఉండాలని జిల్లా పంచాయతీ అధికారి ఎం వెంకటేశ్వరరావు స్పష్టం చేశారు. గురువారం కంభం మండలంలోని రావిపాడు గ్రామం సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఇంటి పన్ను వసూలు స్వచ్ఛరథం జల ధార జలహారతి పారిశుద్ధ్య పరిశీలన జల సురక్ష కమిషన్ వంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఇంటి పన్ను వసూళ్లలో మంచి పురోగతి రావాలని సూచించారు. అలాగే పన్ను చెల్లించిన వారికి ఐదు శాతం తిరిగి ఇవ్వబడుతుందని తెలియజేశారు. అలాగే స్వచ్ఛ రథం చాంపియన్ లో ప్రతి ఇంటికి తిరిగి పొడి చెత్త సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. గ్రామస్తులను కూడా ప్రోత్సహించడం జరిగింది . ప్రజలకు పరిశుభ్రతకు తమ వంతు సహకారం అందిస్తూ విజయవంతం చేయాలని కోరారు. ప్రతి గ్రామంలో స్వచ్ఛ రథం కార్యక్రమంలో ద్వారా పర్యావరణం పరిరక్షణతో పాటు ఆదాయం కూడా పొందవచ్చు అని వివరించారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రం విజిట్ చేసినప్పుడు ఎటువంటి కార్యకలాపాలు చేయకపోవడం వలన సంబంధిత అధికారికి సోకాజు నోటీసు జారీ చేయాలని డిప్యూటీ ఎండిఓ కోరడం జరిగింది .సచివాలయ సిబ్బందికి కీలక సూచనలు చేశారు ఇంటి పన్ను చెల్లించడం గ్రామ పరిశుభ్రత స్వచ్ఛరథం ఎలక్షన్ వార్డ్ హౌస్ హోల్డ్ మ్యాపింగ్ మరియు పలు అంశాలపై తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో టీ వీరభద్ర చారి డిప్యూటీ ఎంపీడీవో బి విజయలక్ష్మి పిడిఓ కోటేశ్వరరావు గ్రామ నాయకులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అడ్డతీగలలో అల్లూరి 101 వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి...




**అడ్డతీగల,పెన్ పవర్, మే07**: స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఉన్న అల్లూరి దాడి చేసిన పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో రాష్ట్ర అల్లూరి సీతారామరాజు యువజన సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి దంగేటి .సత్తిబాబు ఆధ్వర్యంలో 101 వర్ధంతి నీ ఘనంగా నిర్వహించారు. పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలవేసి, జ్యోతి ప్రజ్వాలన చేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అడ్డతీగల ఎస్సై బి.వినోద్ కుమార్ అల్లూరి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఎస్ఐ వినోద్ మాట్లాడుతూ, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు నడయాడిన ప్రదేశంలో తాను విధులు నిర్వహించడం, అదృష్టంగా భావిస్తున్నానని ఎస్ఐ వినోద్ అన్నారు. దంగేటి .సత్తిబాబు మాట్లాడుతూ స్వతంత్ర పోరాటంలో బ్రిటిష్ వారిని తరిమి కొట్టి, గడగడలాడించిన మహా వ్యక్తిని అల్లూరి అని అలాగే ఆయన నడియాడిన ప్రాంతమైన అడ్డతీగల మండలం పైడి పుట్ట గ్రామంలో ప్రస్తుతం ఉన్న రచ్చబండ దగ్గర ,స్వాతంత్ర ఉద్యమానికి ప్రణాళిక రచించే వారిని దంగేటి అన్నారు. ఆయన ఎనలేని పోరాటాలు చేసి గిరిజనులకు ఎంతో మేలు చేశారు అని ఆయన చేసినస్వతంత్ర పోరాటం ఇప్పటికీ ఒక మైలురాయిగా నిలిచిందని దంగేటి అన్నారు. అలాగే అడ్డతీగల జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణలో ఉన్న అల్లూరి విగ్రహానికి నడింపల్లి. రవివర్మ ఆధ్వర్యంలో సీతారామరాజు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సిబ్బంది పాల్గొని నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో దమ్ము. సత్యనారాయణ , తిరుమల. శెట్టి ప్రకాష్ , జెడ్ .పి స్కూల్ హెచ్ఎం మంగరాజు , ఐ. రమణ, ఎస్. సురేష్ పాల్గొన్నారు. పోలీస్ స్టేషన్ ఆవరణం లో జరిగిన కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శ్రీను , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడా స్ఫూర్తితో యువత ముందుకు రావాలి

* కలుమల కామరాజు మెమోరియల్ క్రికెట్ టోర్నీలో ఎస్ఐ వెంకయ్య పిలుపు



**గంగవరం, పెన్ పవర్, మే 7:**యువత అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉంటూ క్రీడల్లో క్రీడా స్ఫూర్తితో పాల్గొనాలని గంగవరం ఎస్ఐ వెంకయ్య సూచించారు. గంగవరం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న కలుమల కామరాజు మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ రెండో రోజు పోటీలను ఆయన టాస్ వేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్ఐ వెంకయ్య మాట్లాడుతూ క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఐక్యత, ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఇలాంటి టోర్నమెంట్లు నిర్వహించడం అభినందనీయమని పేర్కొంటూ, పోలీస్ శాఖ తరఫున రూ.10 వేల విరాళాన్ని ప్రకటించారు.టోర్నీ నిర్వహణ కార్యదర్శి కుంజం రాంబాబు మాట్లాడుతూ అడ్డతీగల, రంపచోడవరం, గంగవరం మండలాలకు చెందిన మొత్తం 62 జట్లు టోర్నీలో పాల్గొంటున్నాయని తెలిపారు. ఈ పోటీలు ఈనెల 27వ తేదీ వరకు కొనసాగుతాయని చెప్పారు.గురువారం జరిగిన మ్యాచ్‌లలో మాలయపాకలు జట్టు పందిరిమామిడి జట్టుపై విజయం సాధించగా, అడ్డతీగల జట్టు జడేరు జట్టును ఓడించింది. చిన్నూరు జట్టు జీఎం పాలెం జట్టుపై గెలుపొందినట్లు నిర్వాహకులు తెలిపారు.కార్యక్రమంలో నిర్వహణ కమిటీ సభ్యులు, గంగవరం యువసేన సభ్యులు కళ్యాణ్, రాంబాబు దొర, గిరి, స్వామి, పోతురాజు హనుమంతరావు, అనిల్, కలిగిరి రాజా తదితరులు పాల్గొన్నారు

## సబ్సిడీ వ్యవసాయ యంత్ర పరికరాలకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోండి.. వ్యవసాయ అధికారి శివ శ్రీనివాస్..

**అడ్డతీగల, పెన్ పవర్, మే07**:ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వ్యవసాయ యంత్ర పరికరాలపై సబ్సిడీ ని ప్రకటించింది అని వ్యవసాయాధికారి శివ శ్రీనివాస్ తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, సన్న, చిన్న కారు మరియు మహిళా రైతులకు 50% రాయితీపై అందించబడుతుంది అని ఇతర రైతులకు 40 శాతం రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలను అందించడం జరుగుతుంది అని తెలిపారు. తొమ్మిది రకాలైన వ్యవసాయ యంత్ర పరికరాలు ఈ పథకంలో అందుబాటులో ఉన్నాయి అని తెలిపారు. మే 5 నుండి మే 19 వ తారీకు వరకు యంత్ర పరికరాలు కావలసిన రైతులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవలని శివ శ్రీనివాస్ తెలిపారు. మరిన్ని వివరాల కోసం గ్రామ వ్యవసాయ సహాయకుల్ని సంప్రదించ లని, ఎక్కువ దరఖాస్తులు అందిన యెడల జిల్లా జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో ఆన్లైన్లో లాటరీ పద్ధతి ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# రఘువీరాకు రాజ్యసభ...?

**అనంతపురం, మే 7, పెన్ పవర్:** ఏపీలో రాజ్యసభ ఎన్నికల సందడి ప్రారంభం అయింది. జూన్లో నలుగురు రాజ్యసభ సభ్యులు ఏపీ నుంచి పదవీ విరమణ చేయనున్నారు. అయితే ఆ నాలుగు పదవులు కూడా కూటమికి దక్కనున్నాయి. ఎందుకంటే ఏపీలో కూటమి ఏకపక్షంగా బలంగా ఉంది. అందుకే ఆ నాలుగు పదవులు కూటమి ఖాతాలో పడనున్నాయి. అయితే అనూహ్యంగా ఏపీకి చెందిన ఓ కాంగ్రెస్ నేతకు రాజ్యసభ పదవి దక్కనున్నట్లు పొలిటికల్ వర్గాల్లో చర్చ నడుస్తోంది. కాంగ్రెస్ పార్టీలో ఒక వెలుగు వెలిగిన ఆ నేత ప్రస్తుతం.. ఏఐసీసీలో చోటు దక్కించుకున్నారు. ఆయనకు రాజ్యసభ పదవి దక్కడం ఖాయమన్న టాక్ నడుస్తోంది. అయితే అది ఏపీ నుంచి కాదు. కర్ణాటక నుంచి ఆయన నామినేట్ కానున్నట్లు తెలుస్తోంది. ఆయనే నీలకంఠాపురం రఘువీరారెడ్డి. కాంగ్రెస్ ప్రభుత్వంలో మాజీ మంత్రిగా వ్యవహరించారు. ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా కూడా ఉన్నారు. ప్రస్తుతం ఏఐసీసీ మెంబర్ గా ఉన్న ఆయనకు ఈసారి రాజ్యసభ ఛాన్స్ తప్పదు అన్న టాక్ నడుస్తోంది.ఉమ్మడి అనంతపురం జిల్లా మడకశిర నియోజకవర్గం నుంచి తన రాజకీయ ప్రస్తానాన్ని ప్రారంభించారు రఘువీరారెడ్డి. 1985లో కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం తీసుకున్న ఆయన స్వల్పకాలంలోనే ఎమ్మెల్యే అయ్యారు. 1989లో తొలిసారిగా మడకశిర నియోజకవర్గం నుంచి గెలిచారు. కోట్ల విజయభాస్కర్ రెడ్డి మంత్రివర్గంలో పశు సంవర్ధక శాఖ మంత్రిగా పదవి చేపట్టారు. 1994 ఎన్నికల్లో మాత్రం ఓడిపోయారు. 1999లో రెండోసారి గెలిచారు. 2004లో గెలిచి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో వ్యవసాయ శాఖ మంత్రి అయ్యారు. 2009లో సైతం కళ్యాణదుర్గం నుంచి పోటీ చేసి గెలిచారు రఘువీరారెడ్డి. మూడోసారి మంత్రి పదవి చేపట్టారు. రాజశేఖర్ రెడ్డి, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి క్యాబినెట్లలో కొనసాగుతూ వచ్చారు. రాష్ట్ర విభజనతో చాలామంది కాంగ్రెస్ పార్టీ నేతలు ఆ పార్టీకి గుడ్ బై చెప్పారు. ఇతర పార్టీల్లో చేరిపోయారు. రఘువీరారెడ్డి మాత్రం ఆ పని చేయలేదు. పైగా ఏపీ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు తీసుకున్నారు. ప్రస్తుతం ఏఐసీసీ మెంబర్గా కొనసాగుతున్నారు.అనంతపురం జిల్లా బెంగళూరుకు దగ్గరగా ఉంటుంది. కర్ణాటక రాజకీయాల్లో అక్కడ నేతలు యాక్టివ్ గా ఉంటారు. ప్రస్తుతం కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కర్ణాటకలో కాంగ్రెస్ ఇన్చార్జిగా కూడా కొన్ని నియోజకవర్గాలకు వ్యవహరించారు రఘువీరారెడ్డి. బెంగళూరు చుట్టుపక్కల ఉన్న ప్రాంతాల్లో పర్యటనలు చేసి ఎన్నికల ప్రచారం చేశారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు దోహదపడ్డారు. అందుకే ఇప్పుడు కర్ణాటక నుంచి రాజ్యసభకు రఘువీరారెడ్డిని ప్రమోట్ చేస్తారని తెలుస్తోంది. ఆ రాష్ట్రం నుంచి నాలుగు రాజ్యసభ పదవులు ఖాళీ అవుతున్నాయి. అందులో మూడు పదవులు కాంగ్రెస్ కూటమికి దక్కడం ఖాయం. అందుకే రఘువీరా పేరును కర్ణాటక కాంగ్రెస్ పరిగణలోకి తీసుకున్నట్లు తెలుస్తోంది.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పో. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## గుంటూరు చుట్టూ ఆరు కారిడార్లు

**గుంటూరు, మే 7, పెన్ పవర్:** గుంటూరు నగర రూపురేఖలను సమూలంగా మార్చేందుకు నగరపాలక సంస్థ భారీ ప్రణాళికను సిద్ధం చేసింది. రాజధాని ప్రాంతంలో కీలకమైన నగరంగా ఉన్న గుంటూరును మరింత సుందరంగా, సౌకర్యవంతంగా తీర్చిదిద్దేందుకు ఆరు ప్రధాన మార్గాలను 'మోడల్ కారిడార్లు'గా అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. సుమారు రూ. 210 కోట్ల అంచనా వ్యయంతో 39.3 కిలోమీటర్ల మేర ఈ రహదారులను ఆధునిక హంగులతో తీర్చిదిద్దనున్నారు.

**అభివృద్ధి చేయనున్న ఆరు కారిడార్లు..**

చుట్టుగుంట సెంటర్ – గోరంట్ల రోడ్డు: 8 కి.మీ పొడవునా అమరావతి రోడ్డు వరకు విస్తరణ.
మద్రాసు గుంటూరు రోడ్డు: దండిమార్చి విగ్రహం నుండి అంకిరెడ్డిపాలెం వరకు 8 కి.మీ మేర అభివృద్ధి.
ఇన్నర్ రింగ్ రోడ్డు: మహాత్మా గాంధీ ఇన్నర్ రింగ్ రోడ్డు నుండి జాతీయ రహదారి అనుసంధానం వరకు 12 కి.మీ.
పొన్నూరు రోడ్డు: బీఆర్ స్టేడియం నుండి బైపాస్ వరకు 4.5 కి.మీ.
గుంటూరు -- హనుమాన్ పాలెం రోడ్డు: చాకలి చెరువు నుండి బైపాస్ వరకు 3.8 కి.మీ.
గుంటూరు వీఐపీ రోడ్డు: వెస్ట్ పోలీస్ స్టేషన్ నుండి బైపాస్ వరకు 3 కి.మీ మేర ఆధునికీకరణ.

ప్రత్యేకంగా వెండింగ్ జోన్లు..

ఈ ప్రాజెక్టులో భాగంగా కేవలం రోడ్ల విస్తరణే కాకుండా.. పాదచారుల కోసం ప్రత్యేక నడక మార్గాలు, సైకిల్ ట్రాకులు, కూర్చోవడానికి బెంచీలు ఏర్పాటు చేయనున్నారు. వీటితో పాటు స్మార్ట్ బస్ స్టాప్‌లు, ఆధునిక మరుగుదొడ్లు, డివైడర్ల మధ్య పచ్చదనం, వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు ఆధునిక బోలార్డ్స్‌ను ఏర్పాటు చేస్తారు. చిరువ్యాపారుల కోసం ప్రత్యేకంగా వెండింగ్ జోన్లను కూడా క్రమబద్ధీకరించనున్నారు. ఈ కారిడార్ల ద్వారా ట్రాఫిక్ సమస్యలు తగ్గడమే కాకుండా, నగర జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని కమిషనర్ మయూర్ అశోక్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## యువతుల ఫోటోలతో నకిలీ ప్రొఫైల్స్

**గుంటూరు, మే 7 పెన్ పవర్:** సైబర్ నేరగాళ్ల మాయలో సామాన్యులే కాదు, చదువుకున్న సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు సైతం పడి లక్షలాది రూపాయలు పోగొట్టుకుంటున్నారు. మ్యాట్రిమోనీ వెబ్‌సైట్లలో అందమైన యువతుల ఫోటోలతో నకిలీ ప్రొఫైల్స్ సృష్టించి, పెళ్లి పేరుతో నమ్మించి నిలువునా ముంచేస్తున్న ముఠాలు గుంటూరులో పంజా విసిరాయి. కేవలం నెల రోజుల వ్యవధిలో ఇద్దరు ఐటీ ఉద్యోగులు ఈ కేటుగాళ్ల చేతిలో చిక్కి సుమారు 11 లక్షల రూపాయలు కోల్పోయారు.నేరగాళ్లు ముందుగా మ్యాట్రిమోనీ సైట్లలో పరిచయమై, ఆ తర్వాత వాట్సాప్ కాల్స్ ద్వారా బాధితులతో సన్నిహితంగా మాట్లాడుతున్నారు. తాము కూడా ఉన్నత ఉద్యోగాల్లో ఉన్నామని, ఆస్తులు ఉన్నాయని నమ్మబలుకుతున్నారు. నమ్మకం కుదిరిన తర్వాత, "మన భవిష్యత్తు కోసం ఈ వెబ్‌సైట్‌లో ఇన్వెస్ట్ చేద్దాం.. మంచి లాభాలు వస్తాయి" అని ఆశ చూపుతున్నారు. వారి మాటలు నమ్మిన బాధితులు వారు పంపిన లింకుల్లో డబ్బులు డిపాజిట్ చేస్తున్నారు.పాతగుంటూరుకు చెందిన ఒక ఇంజనీర్ సుమారు రూ. 7 లక్షలు, అరండల్‌పేటకు చెందిన మరో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ రూ. 4 లక్షలు ఈ విధంగా పోగొట్టుకున్నారు. బాధితులు డబ్బులు జమ చేసిన కొద్దిరోజులకే సదరు యువతుల ఫోన్ నంబర్లు స్విచ్ఛాఫ్ అవ్వడంతో మోసపోయినట్లు గుర్తించి పోలీసులను ఆశ్రయించారు. ఈ సొమ్ము విదేశీ ఖాతాల్లోకి వెళ్లడం వల్ల రికవరీ చేయడం సవాలుగా మారిందని పోలీసులు చెబుతున్నారు. అపరిచిత వ్యక్తుల పెట్టుబడి సలహాలను నమ్మి మోసపోవద్దని సైబర్ క్రైమ్ విభాగం హెచ్చరిస్తోంది.

## ఇక ప్రజల్లోనే లోకేష్

**గుంటూరు, మే 7, పెన్ పవర్:** యువ నాయకుడు లోకేష్ ప్రభావం ఇప్పుడు ఏపీలో కనిపిస్తోంది. జాతీయస్థాయిలో కూడా ఆయన పేరు వినిపిస్తోంది. మొన్ననే ఆయన పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కూడా అయ్యారు. పేరుకే టిడిపి జాతీయ అధ్యక్షుడిగా చంద్రబాబు ఉన్నారు. కానీ ఆయనకు మించి అన్నట్టు లోకేష్ వ్యవహారం నడుస్తోంది. ఆయన కనుసన్నల్లోనే పార్టీ ఉంది. పార్టీ ముందుకు సాగుతోంది. ప్రస్తుతం పార్టీపై పూర్తి పట్టు సాధించారు లోకేష్. ప్రభుత్వంలోనూ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో ప్రజల్లో మాస్ లీడర్ గా ఎదగాలని గట్టి ప్రయత్నం లో ఉన్నారట నారా లోకేష్. పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు యువగళం పాదయాత్ర చేపట్టారు. తనను తాను ప్రూవ్ చేసుకున్నారు. పార్టీ అధికారంలోకి వచ్చేందుకు దోహదపడ్డారు. ఇప్పుడు మంత్రిగా ఉండడంతో పాటు పార్టీ బాధ్యతలు తీసుకున్న దృష్ట్యా.. మరింత ప్రభావంతమైన నేతగా మారాలన్న ఆలోచనలో లోకేష్ ఉన్నట్లు తెలుస్తోంది.లోకేష్ పొలిటికల్ ఎంట్రీ సమయంలో ఆయన ఒక సాధారణ వ్యక్తి. చంద్రబాబు తనయుడు మాత్రమే. రాజకీయ వారసుడు అనిపించుకోలేకపోయారు. చాలా ఇబ్బందులు పడ్డారు కూడా. పైగా చంద్రబాబు లోకేష్ ను ఎమ్మెల్సీ చేసి ఆపై మంత్రివర్గంలోకి తీసుకున్నారు. ప్రత్యక్ష ఎన్నికల ద్వారా కాకుండా పరోక్షంగా ఆయనకు పదోన్నతి కల్పించారు. లోకేష్ కెరీర్ కు అది కూడా ఒక రకమైన ఇబ్బందికరమే. చంద్రబాబు రాజకీయ ప్రత్యర్థులంతా లోకేష్ ను వ్యతిరేకించడం ప్రారంభించారు. ఆయన వ్యక్తిత్వాన్ని కూడా హననం చేశారు. నిత్యం వ్యక్తిగతంగా టార్గెట్ చేశారు. అయితే అన్నింటిని మించి అన్నట్టు రాటు తేలారు నారా లోకేష్. రాజకీయంగా పూర్తిగా పట్టు సాధించారు. వ్యక్తిగతంగా తన శరీర ఆకృతిని మార్చుకున్నారు. పరిపూర్ణమైన నాయకుడిగా ఎదిగారు. అయితే ఇది చాలదు అనేది టిడిపిలో ఉన్న ఒక భావన.రాజకీయాల్లో మాస్ లీడర్ గా ఎదిగితేనే నాలుగు కాలాలపాటు గుర్తిస్తారు. అయితే చంద్రబాబు పాలనా థక్షుడు. ఆయన మాస్ లీడర్ కాదు. ప్రారంభంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్న చంద్రబాబు ఇప్పుడు చివరి దశలో మాత్రం చాలా గౌరవాన్ని దక్కించుకున్నారు. అయితే చంద్రబాబు మాదిరిగా కాకుండా లోకేష్ ఒక మాస్ లీడర్ గా ఎదగాలి అంటే ప్రజలతో మమేకమై పని చేయాల్సి ఉంటుంది. 2029 ఎన్నికలను టార్గెట్ చేసుకొని ఇప్పుడు లోకేష్ ప్రజల మధ్యకు వచ్చేందుకు పక్కాగా ప్రణాళిక రూపొందించుకున్నట్లు తెలుస్తోంది. తరచూ జిల్లాల్లో పర్యటిస్తూ పార్టీని అభివృద్ధి చేయడమే కాదు ప్రజల్లో తన ఇమేజ్ను పెంచుకునే ప్రయత్నంలో ఉన్నారట. త్వరలో రాష్ట్ర వ్యాప్త పర్యటనలకు శ్రీకారం చుడతారట. చూడాలి మరి అందులో ఎంతవరకు సక్సెస్ అవుతారో..

## పవన్ తప్పటడుగులు వేశారా...
## సోషల్ మీడియాలో ప్రశ్నలు

**కాకినాడ, మే 7, పెన్ పవర్:** జనసేన అధినేత పవన్ కల్యాణ్ వేసిన రాజకీయ అడుగు ఆయనను ముఖ్యమంత్రిని కానివ్వకుండా చేశాయి. ఆయనసరైన సమయంలో ఎంట్రీ ఇవ్వకపోవడంతో పాటు, పార్టీ పెట్టిన వెంటనే ఇతర పార్టీలకు మద్దతు ప్రకటించడం కూడా ఆయన ముఖ్యమంత్రి కాకపోవడానికి కారణాలయ్యాయి. 2014లో పార్టీ పెట్టి పోటీ చేయకుండా బీజేపీ, టీడీపీకి బేషరతుగా మద్దతు ఇవ్వడంతోనే ఆయన రాజకీయ ప్రయాణం డిప్యూటీ సీఎం వరకే నిలిచిపోయిందంటున్నారు. పవన్ కల్యాణ్ తమిళనాడు ఎన్నికలను చూసి నేర్చుకోవాల్సింది చాలా ఉంది. ధైర్యాన్ని ప్రదర్శించలేకపోవడం, రాజకీయ శూన్యత ఉందా? లేదా? అన్నది చూసుకోకుండా పార్టీ పెట్టడం కూడా పవన్ ను సీఎం కుర్చీకి దూరం చేసింది.టీవీకే చీఫ్ విజయ్ పార్టీ పెట్టిన రెండేళ్లకే అధికారంలోకి వచ్చిన తర్వాత పవన్ కల్యాణ్ రాజకీయాల్లోకి వచ్చిన తీరుపై ఆంధ్రప్రదేశ్ లోనూ చర్చ జరుగుతుంది. పవన్ కల్యాణ్ విజయ్ లాగే చరిష్మా ఉన్న వ్యక్తి. లక్షలాది మంది అభిమానులు పవన్ సొంతం. ఇక కాపు సామాజికవర్గం మొత్తం ఆయన వెనక ఉంది. అదే ఆయనకు ప్లస్ పాయింట్ అయ్యేది. 2024 ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసి ఉంటే ఖచ్చితంగా సీఎం పదవి సులువుగా దక్కేదన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి. కానీ పవన్ కల్యాణ్ అది చేయకుండా పొత్తులతో సరిపెట్టుకుని, జగన్ ను ఓడించడమే ధ్యేయంగా పెట్టుకోవడం ఆయన డిప్యూటీ సీఎం వరకే ఆగిపోవాల్సి వచ్చింది.ఏదైనా పార్టీ పెట్టిన తొలి నాళ్లలో ఉన్న క్రేజ్, ఇమేజ్ రాను రాను తగ్గుతుంది. అది పవన్ కైనా, విజయ్ కైనా ఒకటే ఫార్ములా. రాజకీయ పార్టీ పెట్టిన పవన్ కల్యాణ్ తొలుత బీజేపీని తిట్టిపోశారు. తర్వాత అదే పార్టీతో చేతులు

# మారిపోతున్న ఎన(ర్న) లిస్టులు

**విజయవాడ, మే 7, పెన్ పవర్:**
వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో సంక్లిష్ట పరిస్థితి కనిపిస్తోంది. గతంలో ఎన్నడూ లేని ఓ వాతావరణం ఇప్పుడు ప్రధానంగా కనిపిస్తుండడం చర్చకు దారితీస్తోంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా టీవీ డిబేట్లతోపాటు సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండేవారు ఇప్పుడు అదే పార్టీకి వ్యతిరేకంగా మారుతున్నారు. ఆ పార్టీ అగ్రనేతలపై ఇప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. అయితే వారిని దూరం పెట్టడం వల్ల అలా చెబుతున్నారా? లేకుంటే ఆశించిన స్థాయిలో వారికి చెల్లింపులు చేయడం లేదా? అందుకే వారు ఎదురు తిరిగారా? అనేది తెలియడం లేదు. ప్రధానంగా పాషా, కె ఎస్ ప్రసాద్ ఇప్పుడు వరుసగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలకు వ్యతిరేకంగా ఒకరికొకరు ఇంటర్వ్యూలు ఇస్తున్నారు. ఇక సాక్షి ఛానల్ లో జరిగే డిబేట్ కు హాజరు కాబోమని తేల్చి చెబుతున్నారు. అయితే ఇంతవరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వీరిని పెంచి పోషించిందన్న విమర్శలు ఉన్నాయి. ఇప్పుడు ఈ ఇద్దరు ఆ పార్టీ అగ్ర నేతలను వ్యతిరేకిస్తుండడం చూస్తుంటే తెర వెనుక ఏదో జరిగిందన్న అనుమానం వ్యక్తం అవుతోంది.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియాతో పాటు డిజిటల్ మీడియాలో పనిచేసే వారికి ఆశించిన స్థాయిలో చెల్లింపులు జరగడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. పార్టీలో ఇటువంటి వాటిని సజ్జల రామకృష్ణారెడ్డి హ్యాండిల్ చేసేవారు. అయితే ఇప్పుడు చెల్లింపులు నిలిపివేయడంతో ఆయన టార్గెట్ అవుతున్నట్లు పొలిటికల్ వర్గాల్లో ప్రచారం నడుస్తోంది. సాక్షి ఛానల్ డిబేట్ లు అంటే ముందుగా పాషా, కె ఎస్ ప్రసాద్ గుర్తుకు వస్తారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా డిబేట్లు ఇచ్చే వీరు అవసరం అనుకుంటే వ్యక్తిగత దాడికి దిగుతారు కూడా. అంతలా ఉంటుంది వీరి జోరు. అయితే క్రమేపి ఇటీవల వారి నోరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలపై పడుతోంది. తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తున్నారు. ప్రధానంగా సాక్షిలో కనిపించే వీరు ఇకనుంచి ఆ ఛానల్ వైపు వెళ్ళమని చెబుతుండడం కూడా విశేషం.మొన్న మధ్యన జగన్మోహన్ రెడ్డి మావిగన్ ప్రతిపాదన తెచ్చిన సంగతి తెలిసిందే. మచిలీపట్నం–విజయవాడ= గుంటూరును కలుపుతూ మావిగన్ అని పేరు పెట్టాలని సూచించారు జగన్మోహన్ రెడ్డి. సోషల్ మీడియాలో విపరీతంగా ట్రోల్స్ కు గురయ్యారు. ఆ సమయంలో విశ్లేషకుడి రూపంలో కేఎస్ ప్రసాద్ జగన్మోహన్ రెడ్డి తీరుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. అయితే ఆ తర్వాత సాక్షి ఛానల్ డిబేట్లో పాల్గొని భిన్నంగా స్పందించారు. దీంతో అందరూ పేటీఎం డబ్బులు దక్కకపోవడంతోనే కేఎస్ ప్రసాద్ అలా మాట్లాడారని.. సోషల్ మీడియా వేదికగా కామెంట్లు పెట్టారు. అదే సమయంలో పాషా సైతం జగన్ మావిగన్ ప్రతిపాదనను గట్టిగానే తిప్పి కొట్టారు. అయితే ఇప్పుడు ఏకంగా ఇద్దరూ ఒకరికొకరు ఇంటర్వ్యూలు ఇస్తూ.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలపై విరుచుకుపడుతున్నారు.
జగన్మోహన్ రెడ్డి చుట్టూ వలయంగా ఏర్పడి పార్టీని పాతాళంలోకి నెట్టేస్తున్నారంటూ ఆరోపణలు చేస్తున్నారు.ప్రధానంగా సజ్జల రామకృష్ణారెడ్డి తీరుపై ఆ ఇద్దరూ ఇప్పుడు బాహటంగానే ఆరోపణలు చేస్తున్నారు. కోవర్టు అంటూ కొత్త ముద్ర వేస్తున్నారు. జగన్మోహన్ రెడ్డికి ఎలివేషన్లు ఇచ్చి.. పక్కదారి పట్టించి.. పార్టీని పూర్తిగా భ్రష్టు పట్టించారన్న ఆరోపణలతో రెచ్చిపోతున్నారు. అయితే వీరికి చెల్లింపులు నిలిచిపోయాయని.. అందుకే అలా మాట్లాడుతున్నారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు చెబుతున్నాయి. అయితే సాక్షి ఛానల్ కు వెళుంటే.. తమను పెయిడ్ ఆర్టిస్టుల మాదిరిగా చూస్తున్నారని.. అందుకే అటువైపు వెళ్ళమని చెబుతున్నారు. మొత్తానికి ఇద్దరు ఇప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకులుగా మారిపోవడం చూస్తుంటే మాత్రం ఆ పార్టీలో ఒక రకమైన ఆందోళన కనిపిస్తోంది.

# రైల్వే జోన్ రాజకీయం...

**విశాఖపట్నం, మే 7, పెన్ పవర్:**
ఎట్టకేలకు విశాఖ రైల్వే జోన్ ఏర్పాటుకు కేంద్రం గెజిట్ ఇచ్చింది. జూన్ ఫస్ట్ నుంచి విశాఖ కేంద్రంగా యాక్టివిటీ స్టార్ట్ కానుంది. అయితే రైల్వే జోన్ చుట్టూ ఇప్పుడు రాజకీయ రచ్చ నడుస్తోంది. కేకే లైన్ లేకుండా జోన్ ఎందుకు అంటూ పోరాటానికి సై అంటోంది వైసీపీ. ఇటు ప్రజా పోరాటాల వల్లే జోన్ వచ్చిందని వామపక్ష పార్టీలు చెప్పుకుంటుంటే..చంద్రబాబు కృషి వల్లే కేంద్రం జోన్ ఏర్పాటునకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది టీడీపీ నేతలు చెబుతున్నారు. దీంతో ఉత్తరాంధ్ర వేదికగా రైల్వే జోన్ సెంట్రిక్‌గా పొలిటికల్ ఫైట్ ఇంట్రెస్టింగ్‌గా మారింది.ఏపీ ప్రజల చిరకాల కోరిక నెరవేరింది. విశాఖపట్నం కేంద్రంగా రైల్వే జోన్ జూన్ ఫస్ట్ నుంచి స్టార్ట్ కానుంది. ఇప్పుడున్న గుంతకల్లు, గుంటూరు, విజయవాడ డివిజన్లతో పాటు విశాఖ డివిజన్‌ను కలిపి కొత్త రైల్వే జోన్ పని చేయనుంది. దక్షిణ కోస్తా జోన్ పేరుతో ఏర్పాటైన ఈ రైల్వే జోన్ కోసం ఉత్తరాంధ్ర ప్రజలు రాజకీయాలకు అతీతంగా సుదీర్ఘ పోరాటం చేశారు. రాష్ట్ర విభజన తర్వాత ప్రత్యేక రైల్వే జోన్ లేకుండానే ఇన్నాళ్లూ ఏపీలో రైల్వే యాక్టివిటీ నడిచింది.ఆంధ్రప్రదేశ్ వార్తలుప్రధాని నరేంద్ర మోదీ 2019 ఎన్నికల ప్రచారంలో విశాఖపట్నం వచ్చినపుడు రైల్వే జోన్ ఇస్తామని హామీ ఇచ్చారు. ప్రధాని హామీ అమలు కావడానికి ఏడేళ్ల సమయం పట్టింది. విశాఖపట్నం కేంద్రంగా రైల్వే జోన్ ప్రకటించిన తర్వాత ప్రధాన కార్యాలయం నిర్మాణానికి అప్పట్లో కేంద్ర ప్రభుత్వం రూ.150 కోట్ల వరకు మంజూరు చేసింది. అయితే అవసరమైన భూముల కేటాయింపులో నాటి వైసీపీ ప్రభుత్వం జాప్యం చేసిందని టీడీపీ ఆరోపిస్తోంది. ఒక విధంగా రైల్వే జోన్ పనులను ముందుకు వెళ్లకుండా వైసీపీ అడ్డుకుందనే వాదన వినిపిస్తోంది.అయితే విశాఖ రైల్వే జోన్ క్రెడిట్ సీఎం చంద్రబాబు, కేంద్ర ప్రభుత్వానిదే అంటూ టీడీపీ నేతలు ప్రచారం చేసుకుంటుండగా..వైసీపీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. కొత్తవలస–కిరండూల్ లైన్ లేకుండా విశాఖ రైల్వేజోన్ ప్రకటించి తీవ్ర అన్యాయం చేశారని అంటోంది వైసీపీ. కేకే లైన్ లేకుండా విశాఖ రైల్వే జోన్ ఇచ్చి లాభమేంటి అంటూ ప్రశ్నిస్తోంది.




కేకే లైన్‌ను మినహాయించి రైల్వే జోన్ ఇవ్వడమంటే..చనిపోయిన బిడ్డను చేతిలో పెట్టినట్టుగా ఉందని విమర్శిస్తోంది. సీఎం చంద్రబాబు అసమర్థత వల్లే కేకే లైన్, అరకు కోరాపుట్ లేని రైల్వేజోన్ విశాఖకు దక్కిందని మండిపడుతోంది వైసీపీ. ఈ తరహా విశాఖ రైల్వేజోన్ రాష్ట్రానికి భారమే తప్ప మరొకటి కాదంటున్నారు ప్రతిపక్ష నేతలు.కేకే లైన్‌తో కూడిన విశాఖ రైల్వేజోన్ ఏర్పాటు చేయాలన్నదే తమ ప్రధాన డిమాండ్ అంటోంది వైసీపీ. కేకే లైన్, అరకు, కోరాపూట్ వంటి టూరిజం ప్రాంతాలు లేకుండా కేంద్రం ప్రకటించిన రైల్వేజోన్ ఏపీకి గుదిబండగా మారుతుందనే వాదన వినిపిస్తున్నారు. 446 కిలోమీటర్ల పొడవున్న ఉన్న కేకే లైన్ ఐరన్ ఓర్, మాంగనీస్, బాక్సైట్ ట్రాన్స్‌పోర్ట్‌కు ప్రధాన మార్గమే కాదు..విశాఖ రైల్వే జోన్‌కు అతిపెద్ద ఆదాయ వనరు అన్న విషయాన్ని మర్చిపోతుయారని ఫైర్ అవుతున్నారు వైసీపీ లీడర్లు. ఇక ప్రజా పోరాటాల ఫలితమే రైల్వే జోన్ అంటున్న వామపక్షాలు..కేకే లైన్ విషయంలో వైసీపీ డిమాండ్‌నే వినిపిస్తున్నాయి.ప్రతిపక్ష వైసీపీ వాదనపై..టీడీపీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తుంది. విశాఖపట్నం రైల్వేజోన్ విషయంలో వైసీపీ క్రెడిట్ చోరీకి పాల్పడుతోందని...రాజకీయ లబ్ధి కోసమే జగన్ అండ్ కో లేనిపోని విమర్శలు చేస్తున్నారని రివర్స్ అటాక్ చేస్తున్నారు తెలుగు తమ్ముళ్లు. 2019 నుంచి ఐదేళ్ల పాటు వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు ప్రత్యేక రైల్వే జోన్‌ను సాధించలేకపోయారో చెప్పాలని ప్రశ్నిస్తున్నారు. కూటమి ప్రభుత్వం వల్లే రైల్వేజోన్ వచ్చిందన్న విషయం అందరికీ తెలుసు అంటున్న తెలుగు తమ్ముళ్లు..విశాఖ కేంద్రంగా రైల్వేజోన్ కావాలన్న ఉత్తరాంధ్ర ప్రజల కల ఫలించిందని చెప్తున్నారు.తెలుగు వార్తలుకేంద్రంలో ఎన్డీయే భాగస్వామిగా ఉంది టీడీపీ. పైగా రాష్ట్రంలో కూటమి సర్కార్ ఉంది. ఈ ఈక్వేషన్స్ నేపథ్యంలోనే రైల్వే జోన్ సాధ్యమైందన్నది కూటమి నేతల వాదన. కేంద్రం అలా రైల్వే జోన్‌పై గెజిట్ రిలీజ్ చేసిందో లేదో..ఇలా పొలిటికల్ ఫైట్ స్టార్ట్ అయింది. విశాఖ కేంద్రం ఉత్తరాంధ్ర లీడర్లు..ఎవరి వాదన వాళ్లు వినిపిస్తున్నారు. ప్రజల చిరకాట కోరిక నెరవేరింది సరే కానీ..రైల్వే జోన్ చుట్టూ కొనసాగుతున్న రాజకీయ యుద్ధం ఎటు దారితీస్తుందో చూడాలి.

# పాట్ కమిన్స్‌కు రూ.113 కోట్ల భారీ ఆఫర్.. ఐపీఎల్ ఫ్రాంచైజీలకు క్రికెట్ ఆస్ట్రేలియా చెక్!

- ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమిన్స్‌కు భారీ ఆఫర్
- దేశం తరపున ఆడేందుకు సుమారు రూ.113 కోట్ల కాంట్రాక్ట్
- ఫ్రాంచైజీ లీగ్స్ ఆఫర్ల నేపథ్యంలో క్రికెట్ ఆస్ట్రేలియా నిర్ణయం
- ఐపీఎల్ 2026లో సన్‌రైజర్స్ కెప్టెన్‌గా జట్టుకు అగ్రస్థానం
- పంజాబ్‌పై విజయం అనంతరం జట్టు ప్రదర్శనపై కమిన్స్ ప్రశంసలు




**హైదరాబాద్ పెన్ పవర్:** ఆస్ట్రేలియా టెస్ట్, వన్డే కెప్టెన్ పాట్ కమిన్స్‌ను తమతోనే అట్టిపెట్టుకునేందుకు క్రికెట్ ఆస్ట్రేలియా (సీఏ) కనీవినీ ఎరుగని రీతిలో భారీ కాంట్రాక్ట్‌ను ప్రతిపాదించినట్టు తెలుస్తోంది. ముఖ్యంగా టెస్ట్ క్రికెట్‌కు ప్రాధాన్యతనిస్తూ, దేశం తరపున ఆడేందుకు గాను కమిన్స్‌కు మూడేళ్ల కాలానికి 12 మిలియన్ డాలర్ల (సుమారు రూ. 113 కోట్లు) దీర్ఘకాలిక ఒప్పందాన్ని ఆఫర్ చేసినట్లు సిడ్నీ మార్నింగ్ హెరాల్డ్ తన కథనంలో పేర్కొంది. దీని ప్రకారం కమిన్స్ ఏడాదికి 4 మిలియన్ డాలర్లు సంపాదించనున్నాడు.ప్రపంచవ్యాప్తంగా తమ ఫ్రాంచైజీ తరఫున టీ20 లీగ్స్‌లో ఆడేందుకు గాను, ఓ ఐపీఎల్ ఫ్రాంచైజీ సుమారు 10 మిలియన్ ఆస్ట్రేలియన్ డాలర్ల (సుమారు రూ.62.22కోట్లు) ఆఫర్ ఇచ్చిందన్న వార్తల నేపథ్యంలో క్రికెట్ ఆస్ట్రేలియా ఈ నిర్ణయం తీసుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ కొత్త ఒప్పందం ప్రకారం కమిన్స్ ఆడే మ్యాచ్‌ల సంఖ్యతో సంబంధం లేకుండా ఈ భారీ మొత్తం అందుతుంది.ఈ విషయంపై క్రికెట్ ఆస్ట్రేలియా హెడ్ ఆఫ్ క్రికెట్ జేమ్స్ ఆల్సాప్ మాట్లాడుతూ.. "కమిన్స్ వంటి అగ్రశ్రేణి ఆటగాళ్లకు దీర్ఘకాలిక భద్రత కల్పించడం మా బాధ్యత. పాట్, జోష్ హేజిల్‌వుడ్ వంటి మల్టీ-ఫార్మాట్ ప్లేయర్లకు మార్కెట్‌లో విపరీతమైన డిమాండ్ ఉంది. వారిని ఆస్ట్రేలియా క్రికెట్‌కు కట్టుబడి ఉండేలా చూడటం మా ప్రధాన లక్ష్యం" అని వివరించారు.

అంతర్జాతీయ క్రికెట్‌లో కమిన్స్ భవిష్యత్తుపై ఇలాంటి చర్చ జరుగుతుండగానే, ఐపీఎల్ 2026లో సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్‌గా అద్భుతంగా రాణిస్తున్నాడు. నిన్న పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ 33 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ విజయంతో సన్‌రైజర్స్ పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి దూసుకెళ్లింది. ఈ మ్యాచ్‌లో అద్భుత బౌలింగ్‌తో రాణించిన కమిన్స్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు అందుకున్నాడు. విజయం అనంతరం కమిన్స్ మాట్లాడుతూ.. "మా ప్రదర్శన చాలా సమర్థవంతంగా ఉంది. బ్యాటర్లు అద్భుతమైన స్కోరు అందించారు. పంజాబ్ వంటి బలమైన జట్టుపై రెండోసారి బౌలింగ్ చేసి గెలవడం సులభం కాదు. కానీ మా బౌలర్లు చాలా చక్కగా రాణించారు" అని జట్టును ప్రశంసించాడు.

# ముంబై ఇండియన్స్‌కు డబుల్ షాక్.. కెప్టెన్, వైస్ కెప్టెన్ దూరం!

- పాయింట్ల పట్టికలో 9వ స్థానంలో ఉన్న ముంబై ఇండియన్స్
- మిగిలిన నాలుగు మ్యాచ్‌లు గెలిస్తేనే ప్లే ఆఫ్స్ ఆశలు
- ఆర్సీబీతో కీలక మ్యాచ్‌కు ముందు జట్టులో కెప్టెన్సీ సంక్షోభం
- పాండ్యా, సూర్య అందుబాటులో లేకుంటే రోహిత్‌కు కెప్టెన్సీ?




**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2026లో ప్లే ఆఫ్స్ ఆశలు నిలబెట్టుకోవడానికి తీవ్రంగా పోరాడుతున్న ముంబై ఇండియన్స్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఇప్పటికే పాయింట్ల పట్టికలో 9వ స్థానంలో నిలిచి కష్టాల్లో ఉన్న జట్టుకు ఇప్పుడు కెప్టెన్సీ సంక్షోభం పట్టుకుంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరగనున్న కీలక మ్యాచ్ కోసం రాయ్‌పూర్‌కు వెళ్లిన జట్టు మొదటి బృందంలో కెప్టెన్ హార్దిక్ పాండ్యా, స్టాండ్-ఇన్ కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ లేకపోవడం చర్చనీయాంశంగా మారింది.వెన్నునొప్పితో బాధపడుతున్న హార్దిక్ పాండ్యా, లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన గత మ్యాచ్‌కు దూరమయ్యాడు. ఇప్పుడు మే 10న ఆర్సీబీతో జరగనున్న చావో రేవో మ్యాచ్‌కు కూడా అతను అందుబాటులో ఉండటంపై సందేహాలు నెలకొన్నాయి. ముంబై నుంచి రాయ్‌పూర్‌కు వెళ్లిన తొలి బృందంలో హార్దిక్ లేడు. మరోవైపు, గత మ్యాచ్‌లో జట్టును నడిపించిన సూర్యకుమార్ యాదవ్ కూడా తొలి బృందంలో ప్రయాణించలేదు.

ఈ పరిస్థితుల్లో ఒకవేళ హార్దిక్, సూర్యకుమార్ ఇద్దరూ అందుబాటులో లేకపోతే, ఆర్సీబీతో మ్యాచ్‌కు రోహిత్ శర్మ మళ్లీ కెప్టెన్‌గా వ్యవహరిస్తాడా? అనే చర్చ మొదలైంది. రోహిత్ శర్మ ఇప్పటికే తొలి బృందంతో పాటు రాయ్‌పూర్‌కు చేరుకున్నాడు. అయితే, మ్యాచ్‌కు ఇంకా సమయం ఉండటం, ముంబై-రాయ్‌పూర్ మధ్య విమాన సర్వీసులు తక్కువగా ఉండటంతో ఆటగాళ్లు వేర్వేరు బృందాలుగా వెళ్తున్నారని జట్టు వర్గాలు చెబుతున్నాయి.

ఈ సీజన్‌లో ఇప్పటివరకు 10 మ్యాచ్‌లలో కేవలం 3 విజయాలు సాధించి, 6 పాయింట్లతో ఉన్న ముంబై.. ప్లే ఆఫ్స్ ఆశలు సజీవంగా ఉండాలంటే మిగిలిన నాలుగు మ్యాచ్‌లలోనూ తప్పక గెలవాలి. హార్దిక్ గాయంపై ఓపెనర్ ర్యాన్ రికెల్టన్ మాట్లాడుతూ "అతడికి వెన్నునొప్పి ఉందని ఈ మధ్యాహ్నమే నాకు తెలిసింది. గాయం తీవ్రతపై నాకు పూర్తి సమాచారం లేదు. కానీ, త్వరలోనే అతను మాతో కలుస్తాడని ఆశిస్తున్నాను" అని వివరించాడు.

# మార్ష్ విధ్వంసక సెంచరీ, పంత్ మెరుపులు.. ఆర్సీబీ ముందు భారీ లక్ష్యం

- లక్నో సూపర్ జెయింట్స్ బ్యాటర్ల విధ్వంసం
- మిచెల్ మార్ష్ 56 బంతుల్లోనే 111 పరుగులతో అద్భుత సెంచరీ
- చివర్లో 10 బంతుల్లో 32 పరుగులతో మెరిసిన రిషభ్ పంత్
- వర్షం కారణంగా మ్యాచ్‌ను 19 ఓవర్లకు కుదింపు
- డీఎల్ఎస్ పద్ధతి ప్రకారం ఆర్సీబీ ముందు 213 పరుగుల భారీ లక్ష్యం
- ఛేజింగ్ లో కోహ్లీ డకౌట్




**హైదరాబాద్ పెన్ పవర్:** కీలక మ్యాచ్ లో లక్నో సూపర్ జెయింట్స్ (ఎల్ఎస్ జీ) బ్యాటర్లు విధ్వంసం సృష్టించారు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో (ఆర్సీబీ) జరుగుతున్న మ్యాచ్‌లో ఆల్‌రౌండర్ మిచెల్ మార్ష్ (111) అద్భుత సెంచరీతో కదం తొక్కడంతో లక్నో జట్టు భారీ స్కోరు సాధించింది. వర్షం కారణంగా 19 ఓవర్లకు కుదించిన ఈ మ్యాచ్‌లో లక్నో నిర్ణీత ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 209 పరుగులు చేసింది. లక్నోలోని ఏకానా స్టేడియంలో టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న ఆర్సీబీ నిర్ణయం బెడిసికొట్టింది. ఆది నుంచే దూకుడుగా ఆడిన మిచెల్ మార్ష్, ఆర్సీబీ బౌలర్లకు చుక్కలు చూపించాడు. కేవలం 56 బంతుల్లో 9 ఫోర్లు, 9 సిక్సర్లతో 111 పరుగులు చేసి లక్నోకు భారీ స్కోరుకు బలమైన పునాది వేశాడు. మరోవైపు, ఓపెనర్ అర్షిన్ కులకర్ణి (17) నెమ్మదిగా ఆడాడు.

మార్ష్ ఔటయ్యాక క్రీజులోకి వచ్చిన నికోలస్ పూరన్ (38) కూడా తనదైన శైలిలో రాణించాడు. ఇక చివర్లో కెప్టెన్ రిషభ్ పంత్ మెరుపు ఇన్నింగ్స్ తో చెలరేగాడు. కేవలం 10 బంతులు ఎదుర్కొన్న పంత్.. 4 ఫోర్లు, 2 సిక్సర్లతో 32 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. దీంతో లక్నో స్కోరు 200 పరుగులు దాటింది. ఆర్సీబీ బౌలర్లలో హేజిల్‌వుడ్, కృనాల్ పాండ్య, రసిఖ్ సలామ్ తలో వికెట్ పడగొట్టారు. డక్‌వర్త్ లూయిస్ పద్ధతి ప్రకారం ఆర్సీబీ ముందు 19 ఓవర్లలో 213 పరుగుల భారీ లక్ష్యం నిలిచింది.

**భారీ లక్ష్య ఛేదనలో ఆర్సీబీకి డబుల్ షాక్.. డకౌటైన కోహ్లీ!**


భారీ లక్ష్య ఛేదనలో ఆర్సీబీ ఆదిలోనే కష్టాల్లో పడింది. వర్షం కారణంగా 19 ఓవర్లకు కుదించిన ఈ మ్యాచ్‌లో, డక్‌వర్త్ లూయిస్ పద్ధతి ప్రకారం ఆర్సీబీ ముందు 213 పరుగుల భారీ లక్ష్యం నిలిచింది. ఈ ఛేదనలో బెంగళూరు 1.4 ఓవర్లలోనే కేవలం 10 పరుగులు చేసి రెండు కీలక వికెట్లు కోల్పోయింది.ఆర్సీబీకి ఆరంభంలోనే గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఇన్నింగ్స్ తొలి ఓవర్లోనే ఓపెనర్ జాకబ్ బెతెల్ (4) మహమ్మద్ షమీ బౌలింగ్‌లో ఔటయ్యాడు. ఆ వెంటనే, ప్రిన్స్ యాదవ్ వేసిన రెండో ఓవర్లో స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ (0) రెండు బంతులు మాత్రమే ఆడి క్లీన్ బౌల్డ్ అయ్యాడు. కోహ్లీ డకౌట్‌గా వెనుదిరగడంతో ఆర్సీబీ శిబిరంలో నిరాశ ఆవరించింది.ప్రస్తుతం క్రీజులో దేవదత్ పడిక్కల్ (0), కెప్టెన్ రజత్ పటీదార్ (1) ఉన్నారు. భారీ లక్ష్యాన్ని ఛేదించాలంటే మిగిలిన బ్యాటర్లు అసాధారణ రీతిలో రాణించాల్సిన పరిస్థితి నెలకొంది.

# నట వారసురాలు సింగిలే అంటున్నా మింగిలే!

టెలివిజన్ స్టార్ నటి శ్వేతా తివారీ నట వారసురాలిగా బాలీవుడ్‌లోకి అడుగుపెట్టిన పాలక్ తివారీ ప్రస్తుతం తన సినిమాల కంటే వ్యక్తిగత విషయాలతోనే సోషల్ మీడియాలో ఎక్కువగా లైమ్‌లైట్‌లో ఉంటోంది. తన అందచందాలతో కుర్రకారును ఆకట్టుకుంటున్న ఈ బ్యూటీ తాజాగా తన రిలేషన్‌షిప్ స్టేటస్‌పై స్పందించి అందరినీ ఆశ్చర్యపరిచింది. సింగిల్‌గా ఉన్నానని పాలక్ చెబుతున్నా.. బయట జరుగుతున్న ప్రచారం మాత్రం అందుకు భిన్నంగా ఉండటంతో నెటిజన్లు ఆసక్తికర చర్చ మొదలుపెట్టారు.

ప్రముఖ యూట్యూబర్ రణవీర్ అల్లాబాడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పాలక్ తివారీ తన వ్యక్తిగత జీవితం గురించి ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా తాను ప్రస్తుతం -సింగిల్-గానే ఉన్నానని స్పష్టంగా వెల్లడించారు. అయితే సైఫ్ అలీ ఖాన్ కుమారుడు ఇబ్రహీం అలీ ఖాన్‌తో పాలక్ ప్రేమలో ఉన్నట్లు గత కొంతకాలంగా బాలీవుడ్ మీడియాలో పెద్ద ఎత్తున వార్తలు వస్తున్నాయి. పలుమార్లు వీరిద్దరూ జంటగా కెమెరా కంటికి చిక్కినా పాలక్ మాత్రం తనకు ఎవరితోనూ మొహబ్బత్ లేదని చెప్పడం గమనార్హం.

పాలక్ చేసిన ఈ -సింగిల్- కామెంట్ సోషల్ మీడియా సెలబ్రిటీ ఓరీని కూడా ఆశ్చర్యానికి గురిచేసింది. ఆమె ఇంటర్వ్యూ క్లిప్‌పై ఓరీ స్పందిస్తూ..-ఆమె సింగిలా???- అంటూ పెట్టిన కామెంట్ ప్రస్తుతం వైరల్ అవుతోంది. గతంలో పాలక్, ఓరీల మధ్య జరిగిన వాట్సాప్ చాట్స్ లీక్ అయ్యి పెద్ద దుమారమే రేపాయి. ముఖ్యంగా సారా అలీ ఖాన్ ప్రస్తావన ఉన్న ఆ చాట్స్ కారణంగా వీరి మధ్య కొంత విభేదాలు ఉన్నాయని ప్రచారం జరిగింది. ఇప్పుడు మళ్ళీ ఓరీ స్పందించడం పబ్లిసిటీ స్టంట్ అని కొందరు భావిస్తున్నారు.



సప్తమి గౌడ సాంప్రదాయ లుక్‌లో అద్భుతంగా, దేశవ్యాప్తంగా హృదయాలను గెలుచుకుంది



ఇటీవల పాలక్ రణవీర్ అల్లాబాడియాతో ముచ్చటించారు. తన టీనేజ్ రోజుల్లో మాజీ ప్రియుడితో జరిగిన చిన్న చిన్న గొడవలు, బస్సు మిస్సయిన సందర్భాల గురించి పాలక్ సరదాగా చెప్పుకొచ్చారు. తన వృత్తిపరమైన సినిమా విశేషాల కంటే... రిలేషన్‌షిప్ స్టేటస్ .. ఓరీ చేసిన రియాక్షన్‌పైనే సోషల్ మీడియాలో ఎక్కువగా చర్చ సాగుతోంది.

మరోవైపు పాలక్ నటించిన తాజా చిత్రం -లుఖే- సిరీస్ అమెజాన్ ప్రైమ్‌లో విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సిరీస్ లో నటనకు ఆస్కారం ఉన్న పాత్రలో పాలక్ నటించింది. తన తల్లి శ్వేతా తివారీ మాదిరిగానే నటనలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకునేందుకు ప్రయత్నిస్తున్న పాలక్ ఇలాంటి గాసిప్స్.. వైరల్ వార్తలతో ఎప్పుడూ వార్తల్లో నిలుస్తోంది. ఇబ్రహీం అలీ ఖాన్‌తో డేటింగ్ వార్తలకు పాలక్ సమాధానం నేను సింగిలే. కానీ భవిష్యత్తులో ఈ పటౌడీ వారసుడితో బంధం ఏ మలుపు తిరుగుతుందో చూడాలి.

పలక్ తివారీ ఒక ప్రముఖ టాలీవుడ్ నిర్మాణ సంస్థ నిర్మిస్తున్న భారీ బడ్జెట్ చిత్రంతో తెలుగులోకి అడుగుపెట్టబోతున్నట్లు గతంలో కథనాలొచ్చాయి. ముఖ్యంగా ఒక యువ స్టార్ హీరో సరసన ఆమెను కథానాయికగా ఎంపిక చేసేందుకు చర్చలు జరుగుతున్నట్లు ప్రచారమైనా ఆ తర్వాత దానికి సంబంధించిన అప్ డేట్ రాలేదు. రవీనా టాండన్ నటవారసురాలు రాషా తడానీ తర్వాత శ్వేతాతివారీ గారాల పుత్రిక టాలీవుడ్ లో డెబ్యూ ఇవ్వడానికి కొంత సమయం పట్టొచ్చు.

శ్రద్ధా దాస్ చీర అందం సోషల్ మీడియా అభిమానులను కట్టిపడేసింది



Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/25/A2230, editorpenpower@gmail.com